శిథిల గృహాలు

ఎమ్. డి. చైతన్య

సాయంత్రం ఐదు గంటలు దాటింది.

బుచ్చిరాములు గారు తన భార్య శాంతా దేవి, ఒక్కగా నొక్క కూతురు దుర్గతో హైదరాబాదులో ఒక పెళ్ళికి అటెండు కావడానికి హడావుడి పడుతున్నారు.

సామాన్లు సర్దుకోవడం పూర్తి అయింది.

డ్రైవరు గ్యారేజీలో నుంచి కారుతీసి — బయట పెట్టాడు.

దుర్గకు సంతోషంగా వుంది. హైదరాబాదు ప్రయాణమంటే — ఆమెకు చాలా ఇష్టం.

దుర్గ మనస్సు ఆనందంతో సముద్ర తరంగాల్లా ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది.

ఆ ప్రయాణం తన జీవితంలో సముద్రమంత విషాదాన్ని తెచ్చి పెట్టనున్నదని ఆమెకు తెలియదు.

ఆమెకే కాదు బుచ్చిరాములుగారికి — శాంతా దేవికి కూడా తెలియదు.

తెలిస్తే బహుశా వాళ్ళు ఆ ప్రయాణం చెయ్యరు.

భవిష్యత్తులో జరిగే కొన్ని విషయాలు మనిషికి ముందే తెలిస్తే ఆ జీవితం నరదకసదృశం.

అందుకే మనిషికి తన భవిష్యత్తు తెలుసుకునే ఏర్పాటు చేయలేదేమో భగవంతుడు.

దూరదర్శన్ లో "ప్రయోజన విద్యా కార్యక్రమం" ప్రసారమౌతుంది. అప్పుడు సమయం సాయంత్రం 7-30.

దుర్గ టి.వి. ఆఫ్ చేసింది.

తలుపులు, కిటికీలు మూసేసి తాళం వేసి—బయటి కొచ్చారంతా.

కాసేపట్లో మగ్గురూ వచ్చి కార్లో కూర్చున్నారు.

కారు కదిలింది.

పెళ్ళి తెల్లవారుఝామున అయిదు గంటల ఇరవై నిమిషాలకుంది.

రెండుగంటలు ప్రయాణంచేస్తే వాళ్లు తమ గమ్యాన్ని చేరుకోగలుగుతారు.

ఊరు దాటి కారు వేగంగా పోతుంది.

ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమైపోయింది. ఉరుములు, మెరుపులు—అంతా కటిక చీకటి. కుండపోతగా వర్షం ప్రారంభమైంది.

దుర్గ జీవితం విషాదభరితం కాబోతుందని ప్రకృతి మాతకు ముందే తెలిసినట్టుంది.

ఆకాశం జాలితో కన్నీటిని కారుస్తుందా?

ప్రకృతిలో వచ్చిన అకస్మాత్తు మార్పుకు కారులో ప్రయాణం చేస్తున్న బుచ్చిరాములుగారు అతని కుటుంబ సభ్యులు పెద్దగా కలత చెందినట్లు లేదు.

కారులో వర్షపు నీటిబిందువులుకూడా జొరబడే అవకాశం లేదు. కాబట్టి వాళ్ళు సుఖంగా ప్రయాణం చేయగల్గుతున్నారు.

కారు అద్దాలమీద రెండు వైపర్లు నిర్విరామంగా తిరుగుతూ డ్రైవరుకు దారిచూపిస్తున్నాయి.

కారు వేగంగా ప్రయాణిస్తుంది.

గంటన్నర ప్రయాణం తర్వాత కారు హైద్రాబాదు సమీపానికి వచ్చింది.

అల్లంత దూరాన రేడియో టవర్లకున్న ఎర్రని లైట్లు వెలుగుతూ యే ఆధారం లేకుండా ఆకాశంలో వ్రేలాడుతున్నాయా? అన్న అనుభూతిని కలిగిస్తున్నాయి.

చీకటి మూలాన స్తంభాలు కనిపించడంలేదు.

కనుచూపుమేర లక్షలాది విద్యుద్దీపాలు దేదీప్యమానంగా వెలుగుతూ — కాంతి సముద్రంలా వెలిగిపోతుందా నగరం.

ఏ చక్రవర్తో తన లక్షలాది సైనికులతో కాగడాలతో విడిది చేశాడా అన్న అనుభూతి కలుగుతోంది.

ఎదురుగా సర్దార్జీ లారీ ఒకటి మృత్యుదేవతలా పరిగెడుతూ వస్తోంది. సర్దార్జీ నిద్రకళ్ళతో డ్రైవ్ చేస్తున్నాడు.

కారు డ్రైవరు చాకచక్యంగా కారును రోడ్డు దించి అదే వేగంతో మళ్ళీ రోడ్డెక్కించబోయాడు.

రోడ్డు ఎడ్జ్ ఎత్తుగా వుండడం మూలాన — కారు రోడ్డెక్కే ప్రయత్నంలో అరడజను పల్టీలుకొట్టి ప్రక్కనే వున్న ఒక గుంటలో పడిపోయింది.

కారులో హాహాకారాలు మిన్నుముట్టాయి.

డ్రైవర్‌తోసహా, అసిస్టెంటు ఇంజనీరు బుచ్చిరాములు,

భార్య శాంతాదేవి — మృత్యువుతో హోరాహోరీ పోరాడి అక్కడికక్కడే తమ అంతిమ శ్వాసను విడిచారు.

దుర్గ గాయాలతో బ్రతికి బయటపడింది.

2

మధ్యాహ్నం మూడు గంటలు.

ఉస్మానియా జనరల్ హాస్పిటల్.

ఆ రోజు దుర్గను హాస్పిటల్‌నుండి డిశ్చార్జ్ చేసారు. ఆమెను ఇంటికి తీసుకెళ్ళడానికి సురేష్ వచ్చాడు.

సురేష్—దుర్గకు స్వయాన మేనమామ. ముప్పయి ఏళ్ళుంటాయి. చెడు తిరుగుళ్ళు తిరుగుతుంటాడని టాక్ వుంది. ఆబిడ్స్‌లో పెద్ద ఫర్నిచర్ షాపుకు ఓనర్. అక స్మాత్తుగా డబ్బుగలవాడయ్యాడు.

దుర్గకు వైద్యం చేసిన డాక్టర్లకు, సపర్యలు చేసిన నర్సులకు కృతజ్ఞతలు చెప్పి, ఆమెను తీసుకొని హాస్పిటల్‌లో నుంచి బయటకొచ్చాడు.

వాళ్ళకొరకు కారు సిద్ధంగా వుంది. డ్రైవరు డోరు తెరచి నిల్చున్నాడు. వెళ్ళి కార్లో కూర్చున్నారు వాళ్ళు.

కారు ముందుకు సాగింది.

కాసేపు నిశ్శబ్దం!

"అంకుల్, నేను మా ఊరు వెళ్ళిపోతాను."

సురేష్ ఆశ్చర్యపోయాడు.

"మీ ఊరు వెళ్తావా? వెళ్ళి ఏం చేస్తావు? అసలు అక్కడ యెవరున్నారని?"

దుర్గ దిగాలు పడిపోయింది. నిజమే! తనకు ఆ వూళ్లో యెవరూ లేరు. తల్లిదండ్రులు కారు ప్రమాదంలో మరణించారు. బంధువులుకూడ లేరు ఆ వూళ్ళో.

తను ఏం చేయాలి? ఎలా బ్రతకాలి? అన్న ప్రశ్నలు

ఆమెను వేధిస్తున్నాయి.

దుర్గ టెంత్ ఫస్ట్‌క్లాసులో పాసయ్యినట్లు మొన్ననే రిజల్ట్స్ వచ్చాయి. ఇంటర్‌లో చేరుదామనుకుంది. కానీ- ఇంతలో అనుకోనివిధంగా తమ కుటుంబం అంతా కారు ప్రమాదంలో పోవడంతో—ఆమెకు దిక్కుతోచడంలేదు.

“అంకుల్, నువ్వన్నట్లు నేను వూరికి వెళ్ళి చేసేదేమీ లేదు. నాకు ఇక్కడే ఏదైనా ఉద్యోగం చూసిపెట్టు. అది చేసుకుంటూ కాలం గడుపుతాను” అంది.

“నువ్వు ఉద్యోగం చేయాల్సిన అవసరంలేదు. మీ నాన్న తాలూకు ప్రావిడెంటుఫండు, ఫ్యామిలి బెనిఫిట్ ఫండు వగైరాలు యాభై వేల వరకు వచ్చే అవకాశముంది. నువు మేజర్ అయ్యేంతవరకు నీకు ఫ్యామిలీ పెన్షన్ వస్తుంది—ఇవే కాకుండా పాతిక లక్షల స్థిరాస్థి కొండంత మామయ్య నీ అండన వున్నాడు. ఎందుకు నీకు బ్రతుకు భయం!”

దుర్గ మనసులో ఆశ చిగురు తొడిగింది.

నిజానికి తనకు ఈ వివరాలేమి తెలియవు. తెలిసిన తర్వాత యేదో మానసిక బలం చేకూరినట్లు అనిపించింది.

దుర్గకు లోకజ్ఞానం బొత్తిగా లేదు పుస్తక పరిజ్ఞానం తప్పించి.

ఆ పుస్తకాల వలన ఆమెకు తెలిసిందేమంటే డబ్బుకు అత్యంత ప్రాముఖ్యం వుందని, అది లేకపోతే—మనుగడ చాలా కష్టంతో కూడుకున్న పని—అని ఆమె అర్థం చేసుకుంది.

కారు వేగంగా వెళ్తోంది.

దుర్గ వీధులను, షాపులను, మనుష్యులను, యాంత్రికంగా చూస్తోంది. కానీ-ఆమె మనస్సు తన భవిష్యత్తు ఎలా

ఉండబోతుందో అన్న సమస్యకే ప్రాధన్యత నిస్తోంది.

దుర్గ తన భవిష్యత్తును రకరకాలుగా వూహించు కుంటుంది.

కారు బంజారా హిల్స్‌లో వున్న సురేష్ భవనం ముందు ఆగింది.

డ్రైవర్ కారు ఆఫ్ చేసి-డోర్ తెరిచి నిలబడ్డాడు.
ముందు సురేష్, వెనకాల దుర్గ కారు దిగారు.

సురేష్ ఇంట్లోకి దారితీసి—దుర్గను సాదరంగా ఆహ్వానించాడు.

అది రెండంతస్థుల పెద్ద మేడ.

లెక్కలేనన్ని గాజుకిటికీలు వున్నాయి. క్రిందా మీదా మొత్తం రెండు డజన్‌లకు పైగా పెద్ద పెద్ద అందమైన గదులున్నాయి పెద్ద హాలు, మధ్యలో షాండిలియర్ వ్రేలాడుతోంది. గోడలకు ఖరీదైన పేయింట్స్ వేసి వుంది. ఫ్లోర్ అంతటా కాస్ట్లీ కార్పెట్ ఒకటి పరచి వుంది. అందమైన సోఫాలున్నాయి. మేడమీదికి రెండు వైపులనుండి మెట్లు వున్నాయి. మెట్లమీద యెర్రని తివాచి.

అంత పెద్ద భవనంలో యెవరూ కనిపించక పోవడం దుర్గకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

సురేష్ మేడమీదికి తీసుకెళ్ళాడు దుర్గను.

ఓ గది తలుపులు తెరిచి—"ఈ గది నీది" అన్నాడు.

ఆ గది చాలా అద్భుతంగా వుంది.

గదినిండా తివాచి. రెండు పెద్ద సోఫాలు. ఏ.సి. సౌకర్యం వుంది. ఎటాచ్‌డ్ బాత్ రూం వుంది.

వీటన్నింటిని మించి—అందమైన నగిషీలు చెక్కిన

పెద్ద పేక మంచం. దానిమీద అందమైన మెత్తని పరుపు. రంగు రంగుల బెడ్ షీట్, లావుపాటి పిల్లోలు వున్నాయి. ఆ గది అచ్చం రతీ మన్మథుల బెడ్ రూంలా వుంది. ఆ పందిరిమంచాన్ని చూడగానే—కామవాడులు ప్రకోపించేంత సెక్సీగా వుంది.... దానికి తోడు గది అంతా సువాసన వెదజల్లుతోంది. బహుశా మంచంమీద పెర్ ఫ్యూమ్ చల్లివుంటారు. గోడలకు అందమైన లతల్తో వట వృక్షాలతో కూడుకున్న పెద్ద పోస్టర్ అంటించి వుంది. మరోవైపున మినియేచర్ దృశ్యం.

"ఈ గది నీదే! ఎలా వుంది?" రెండవసారి అన్నాడు, సురేష్ ఆమెవైపు చూస్తూ.

"ఫర్వాలేదు బాగానే వుంది" అన్నది దుర్గ.

సురేష్కు ఆమె అలా అనడం యెందుకో నచ్చలేదు.

"అద్భుతంగా వుంది" అంటే బహుశ సంతోషించే వాడేమో.

అవుడే ఓ యాభై ఏళ్ళ ముసలతను "దండాలు బాబు!" అంటూ వచ్చాడు.

"ఆం నమస్తే, రంగయ్య తాత! నేను ప్రొద్దున్నే చెప్పానే దుర్గ మనింటికి వస్తుందని—ఈమే దుర్గ."

"దండాలు తల్లి!" అని చేతులు జోడించాడు.

దుర్గ యాంత్రికంగా చేతులు జోడించింది.

"ఇతను, రంగయ్య తాత అని వంట చేస్తూ వుంటాడు. ఏ వంట కావల్సివచ్చినా, ఏది తినాలనుకున్నా ఇతన్నడుగు—నిమిషాల్లో తెచ్చిపెడ్తాడు" అంటూ పరిచయం చేశాడు సురేష్.

"అంకుల్! ఇంత పెద్ద భవనంలో ఎవ్వరూ కనిపించ రేమిటి?" ఆశ్చర్యంతో చూస్తూ అడిగింది.

సురేష్ నవ్వాడు—

"ఎవ్వరూ యెందుకు లేరూ? నేనువున్నాను, రంగయ్య తాత వున్నాడు."

"మరి లావణ్య అత్తయ్య కనిపించదేమిటి?"

సురేష్ ముఖం గంభీరంగా మారిపోయింది.

"ఆమె నాతో తెగతెంపులు చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. విడాకులకోసం కోర్టులో దావా వేసింది."

"ఎందుకూ?" ఆశ్చర్యంగా అడిగింది.

"నేను ఆమెకు నచ్చలేదట."

"నువ్వు బాగానే వున్నావుగా?"

"బాగానే వున్నాను. నా ప్రవర్తన బాగాలేదట."

దుర్గ సురేష్‌వైపు చూస్తూ మౌనంగా వుండిపోయింది.

"నువ్వు స్నానం చేసిరా!"

"స్నానమా? ఎలా చెయ్యను. కాలుకు బ్యాండేజీ వుందిగా!"

"కాలు తడవకుండా చేయి."

దుర్గ మాఉ మాట్లాడకుండా బాత్‌రూంవైపు దారి తీసింది.

3

దుర్గ కాలుకు తగిలిన గాయం పూర్తిగా తగ్గిపోయింది. ఆమె పూర్తి ఆరోగ్యాన్ని సమకూర్చుకుంది.

దుర్గ అందంగా తయారై సురేష్ కొరకు యెదురు చూస్తూ కూర్చుంది. ఈ వేళ తన పుట్టిన రోజు. సురేష్ తనను సాయంత్రం ఫస్ట్ షో సినిమాకు తీసికెళ్తానని చెప్పాడు.

సాయంత్రం అయిదుగంటల యాభై అయిదు నిమిషాలు. సురేష్ ఇంకా రాలేదు.

దుర్గ హాల్లో అసహనంగా కూర్చుంది.

ఆకాశవాణి ఉర్దూలో ప్రాంతీయ వార్తలను ప్రసారం చేస్తోంది.

దుర్గకు ఉర్దూ సరిగ్గా అర్థంకాదు. అయినా ఎన్.టి. రామారావు తిరిగి ముఖ్యమంత్రిగా ఆ రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేశారని చెప్తున్నాడని అర్థం చేసుకోగలిగింది.

నగరంలో అల్లర్ల మూలంగా కర్ఫ్యూ కొనసాగుతుందని చెప్తున్నాడు.

కర్ఫ్యూ వుంటే తాము సినిమాకు వెళ్ళడం యెలా కుదురుతుంది? అంకుల్ ఇంకా రాలేదేమిటి? దుర్గ ఆలోచిస్తూ కూర్చుంది.

బయట కారు హారన్ శబ్దం వినిపించింది.

"హమ్మయ్య, అంకుల్ వచ్చాడన్నమాట!" దుర్గ తృప్తిగా నిట్టూర్చింది.

సురేష్ కారు దిగి ఇంట్లోకి వచ్చాడు.

"ఏమిటి అంకుల్ ఇంత ఆలస్యం చేశావు?" గారాబంగా అడిగింది దుర్గ.

"అంతటా కర్ఫ్యూ చేసారు. ఇవేళ మనం సినిమాకు వెళ్ళడం కుదరదు!" అన్నాడు.

"అదేం కుదరదు! ఇవేళ ఎలాగైనా సినిమా చూడాలి, తప్పదు."

"ఎలాగైనా చూడాలంటే ఒకటే మార్గం, నా దగ్గర ఒక క్యాసెట్టు వుంది. వీడియో సినిమా చూద్దాం!"

"ఏం సినిమా?" ఉత్సాహంగా అడిగింది.

"బ్లూ ఫిలిం!" అన్నాడు సురేష్.

"బ్లూ ఫిలిం అంటే నీలవర్ణం సినిమానా?" అమాయ

కంగా అడిగింది.

సురేష్ ఆశ్చర్యపోయాడు. దుర్గకు బ్లూ ఫిలిం అంటే కూడా తెలియాదా?

"ఏదో ఒకటి, చూద్దామా? చూద్దామంటే వేస్తాను" అన్నాడు.

"ఊఁ చూద్దాం.... చూద్దాం..." అన్నది దుర్గ.

"పద" వాళ్ళిద్దరూ వీడియో వున్న గదిలోకి దారి తీసారు.

సురేష్ క్యాసెట్టును వీడియోలో పెట్టాడు. లైట్లు ఆర్పేసాడు. ఆ గది అంతా చీకటి అయిపోయింది. వీడియో ఆన్ చేసాడు.

వీడియో తెరమీద వెలుగు ప్రసరితమైంది.

అక్షరాలు పడుతున్నాయి.

నటీనట వర్గం, సాంకేతిక వర్గం, వివరాలు పడుతున్నాయి. నటీనటులంతా తెలుగువాళ్ళే, కొందరు ప్రముఖ తెలుగు సినిమా హీరోయిన్లూ కూడా వున్నారందులో.

తెరమీద అక్షరాలు మాయమయ్యాయి.

దృశ్యాలు మొదలయ్యాయి.

అదొక అడవి ప్రాంతం....

పదిమంది యువతులు, యువకులు యవ్వన బింకంతో వయసు పొంగులతో అలరారుతున్నారు. అంతా అర్థ నగ్నంగా సెక్సీగా వున్నారు.

ఆ గుంపు అంతాకలసి ఒక ఆట ఆడటానికి నిర్ణయించుకున్నారు. అందులో ఒక యువతీ మరొక యువకుడుంటారు. చీటీలు వేసి ఆ యువతీ యువకుల జంటను ఎన్నిక చేసారు. వాళ్ళిద్దరూ నగ్నంగా ఆ అడవిలో

పరుగెత్తాలి.

ఆ ఇద్దరు యాంత్రికంగా తమ దుస్తులను పూర్తిగా విడిచి నేకెడ్ అయిపోయారు. వాళ్ళు చాలా ఎత్తుగా చెక్కిన అజంతా శిల్పాల్లా వున్నారు—బంగారు మేని ఛాయ కలిగి వున్నారిద్దరూ.

ఆ యువతి వయ్యారంగా కెమెరా ముందుకు వస్తోంది. దృశ్యం అంతకంతకూ క్లోజ్ అప్‌లో కనిపిస్తోంది. కెమెరా ఆ యువతి శరీర భాగాలన్నింటిని వదిలి జఘన సీమను తన ధ్యేయంగా పెట్టుకుంది.

తెర నిండా అదే దృశ్యం.

పైన ఫ్యాన్ తిరుగుతుంది. దుర్గ పూర్తిగా చెమటతో తడిసిపోయింది. ఆమెకు ఆ దృశ్యం చూడాలో, చూడకూడదో అర్థంకాక మీమాంసలోపడి-అలాగే చూస్తోంది. అటువంటి చిత్రాన్ని ఆమె ఇంతవరకు చూడలేదు.

తర్వాత ఆ యువకుడు కెమెరావైపు నడుస్తున్నాడు. క్లోజప్‌లోకొచ్చాడు.

దృశ్యం మారింది.

మరో యువకుడు ఒకటి.... రెండు.... అంటూ లెక్కిస్తున్నాడు.

నగ్న యువతి పరుగెత్తడం మొదలెట్టింది.

కెమెరా ఆమె ముందు భాగాన్ని చిత్రీకరిస్తోంది. మిడ్ ఆఫ్‌లో పరుగెడుతున్నపుడు బరువైన వక్షోజాలు గమ్మత్తుగా యెగురుతున్నాయి. కెమెరామెన్ దృష్టి అంతా అక్కడే వుంది.

దృశ్యం మారింది.

యువకుడు తొమ్మిది.... పది.... అన్నాడు.

నగ్న యువకుడు పరుగెత్తడం మొదలుపెట్టాడు.

ఆమెను ఛేజ్ చేసి—ఆమెతో ఇంటర్ కోర్స్ సల్పాలి. అదే కార్యక్రమం.

పార్కులో వున్న వాళ్ళంతా బైనాక్యులర్స్‌తో ఆ దృశ్యాన్ని చూస్తున్నారు.

యువకుడు ఒలంపిక్ పరుగుపందెంలో పాల్గొంటున్నట్లు పరుగెత్తి నిముషంలో ఆ యువతిని పట్టుకున్నాడు.

ఆ యువతి ఓడిపోయినట్లుగా ఒప్పుకొని — నవ్వుతూ ప్రక్కనే వున్న ఇసుకతిన్నెలో వెల్లకిలా పడిపోయింది.

కెమెరా దృశ్యాలను క్లోజప్ లో చూపిస్తోంది.

సురేష్ దుర్గవైపు చూశాడు. చీకట్లో ఆమె ముఖం కనిపించీ కనిపించకుండా, కనిపిస్తోంది. దుర్గ పెద్దగా ఉచ్ఛ్వాస నిశ్వాసలను చేస్తోంది. తెరమీద కనిపించే దృశ్యాలకు రెస్పాన్సుగా ఆమె బ్రెస్ట్ ఉబ్బుతూ తగ్గుతూంది. ఆమె సన్నగా వణుకుతోంది.

కెమెరా గ్లాసు పలక క్రింది నుండి క్లయిమాక్స్ దృశ్యాలను చిత్రీకరిస్తోంది.

సురేష్ దుర్గ భుజాలమీద చేయి వేసాడు. దుర్గ ఉలిక్కిపడింది.

సురేష్ తన చేతులతో ఆమెను కౌగిట్లో బంధించి, తన నోటితో ఆమె పెదాలను చుంబించబోయాడు.

దుర్గ గింజుకుంది.

"అంకుల్, ఏమిటిది?" అంది కోపంగా.

"అబ్బే యేమీలేదు. నాకలా చేయాలనిపించింది. అంతే!"

"అలా చేయడానికేనా, నాకీ సినిమా చూపిస్తోంది" కోపంగా అంది దుర్గ.

"నో! అలా చేయాలంటే, నీకు సినిమాయే

చూపెట్టాల్సిన అవసరంలేదు. కాకపోతే నిన్ను ముద్దు పెట్టుకోవడానికి సినిమాలోని దృశ్యాలు ప్రేరేపించాయి!"

"అలా అయితే సినిమా ఆపు చేయి అంకుల్. నేను చూడను—" అంటూ లేచింది దుర్గ.

"రైట్, అలాగే దుర్గా!" అంటూ సురేష్ వీడియో స్విచ్ ఆఫ్ చేసి—గదిలో లైటు వేశాడు.

అంతవరకు చీకటి రాజ్యమేలుతున్న గదిలో—వెలుగు ఆక్రమించుకుంది.

4

ఉదయం ఆరు గంటలు.

దుర్గ స్నానంచేసి ఆకాశం రంగు అంగా అదే రంగు బ్లౌజు, ఓణీ ధరించి—పూజ చేసుకొని—టేప్ ఆన్ చేసింది.

"కౌసల్యా సుప్రజారామా పూర్వా సంధ్యా
ప్రవర్తతే!"

అంటూ సుప్రభాతం మృదుమధురంగా ఆ భవనం అంతా వినిపిస్తోంది.

పాలవాడిచ్చే పాలు తీసుకొని—

వంటింట్లోకి నడిచింది.

గ్యాస్ స్టౌ ఆన్ చేసి—క్షణాల్లో రుచికరమైన కాఫీ తయారుచేసింది. తను కప్పులో పోసుకొని త్రాగి—మరో కప్పు సురేష్‌కోసం అతని గదిలోకి పట్టుకెళ్ళింది.

సురేష్ ఇంకా నిద్రపోతున్నాడు.

రాత్రి అతను త్రాగిన గుర్తుగా — విస్కీ బాటిల్స్, జీడిపప్పు ప్లేటు, ఐస్ సాసర్ టీపాయ్‌మీద వున్నాయి.

దుర్గ వాటివైపు ఒక్కక్షణం చూసి, సురేష్‌వైపు

దృష్టి మరల్చింది.

"అంకుల్ ....అంకుల్!" గట్టిగా పిలిచింది.

సురేష్ కళ్ళు తెరిచాడు.

ఎదురుగా దుర్గ నిల్చొని వుంది. ఆమె చేతిలో కాఫీ కప్పు.

చటుక్కున లేచి కూర్చున్నాడు.

"గుడ్ మార్నింగ్ అంకుల్, కాఫీ త్రాగు!" అంటూ చేతిలో పెట్టింది.

నవ్వుతూ గుడ్ మార్నింగ్ చెప్పి—కాఫీ కప్పు అందుకుంటూ చేతిగడియారం చూసుకున్నాడు.

ఆరున్నర —

"ఇంకా ఆరున్నరేనా? నేను ఈ సమయంలో మంచి నిద్రలో వుంటాను. సరిగ్గా ఎనిమిదింటికిగాని లేవను" అంటూ కాఫీ సేవించాడు.

సురేష్ కప్పు ప్రక్కన పెట్టి—మళ్ళీ నిద్రకుపక్రమిద్దామనుకున్నాడు.

కానీ-ఎదురుగా దేవతలా వున్న దుర్గను చూస్తుంటే అతనికి నిద్ర ఎగిరిపోయింది.

రాత్రి జరిగిన సంఘటనను దుర్గ పూర్తిగా మరిచిపోయినట్లు కనిపిస్తోంది.

ఆ విషయం సురేష్‌కు సంతోషం కలిగించింది.

"దుర్గ, ఇవేళ బిజినెస్ పనిమీద నేను నాగార్జున సాగర్‌కు వెళుతున్నాను. నువ్విక్కడే వుంటావ ? లేక నాతో వస్తావా?" వస్తే బావుండును అని మనసులో అనుకున్నాడు.

నాగార్జున సాగర్ అనగానే దుర్గ మనస్సు ఆనందంతో నాట్యం చేసింది.

"నేను వస్తాను. సాగర్ చూడాలి, బావుంటుంది కదా?"

"అవును బావుంటుంది. పది గంటలకల్లా తయారవ్వు. వ్యాన్ బయలుదేరుతుంది."

దుర్గ తల వూపి టీ కప్పు తీసుకొని అక్కడినుంచి వెళ్ళిపోయింది.

సురేష్ ఆవులించి ముసుగుతన్ని పడుకున్నాడు.

తొమ్మిదింటికి యాదగిరి వ్యాన్ తీసుకొని వచ్చాడు.

అపుడు దుర్గ తయారై తీరిగ్గా ఫిలిం ఫేర్ తిరిగేస్తూ కూర్చుంది.

"గుడ్ మార్నింగ్, మేడమ్" అంటూ విష్ చేశాడు.

దుర్గ తలెత్తి చూసింది.

ఎదురుగా యాదగిరి-నవ్వుతూ విష్ చేసింది. యాదగిరి డ్రైవరే కాదు. సురేష్కు ప్రాణమిత్రుడు కూడా.

"గురువుగారేరి?"

"లోపల వున్నారు!" పడక గది చూపించింది.

"ఇంకా నిద్ర లేచారా, లేదా? సాగర్ వెళ్ళాలని చెప్పారు" అంటూ బెడ్ రూం వైపు దారితీసాడు.

సురేష్ ఇంకా నిద్రపోతూ కనిపించాడు.

యాదగిరి గట్టిగా పిలిచాడు.

సురేష్ ఉలిక్కిపడి లేచాడు—యాదగిరి విష్ చేసాడు.

"ఓరి నువ్వా! నేనేదో కలగంటున్నాను. ఆ కలలో యెవరో నన్ను గురుగారూ....గురుగారూ అని పిలుస్తున్నారు. కల చెదిరింది!"

"కల గన్నారా! తెల్లవారుఝామున కన్న కలలు నిజమౌతాయి అంటారు, ఏమిటి గురూ ఆ కల?"

సురేష్ వదనం ఆనందంతో వెలిగిపోయింది.

"నిజంగానా? ముందు తానికి మాంచి కథే! కథేమిటో తర్వాత చెప్తాను" అంటూ లేడిలా చెంగున బెడ్ మీది నుంచి లేచి బాత్రూంకమ్ లెట్రిన్ లోకి దూరాడు.

యాదగిరి వెళ్ళి దుర్గతో కబుర్లు చెపుతూ కూర్చున్నాడు.

సురేష్ ఇరవై నిమిషాల్లో కాలకృత్యాలు ముగించుకొని హాల్లోకి వచ్చాడు.

రంగయ్య తాత వచ్చి వాళ్ళను భోజనానికి పిలిచాడు.

వాళ్ళంతా భోజనానికి లేచారు.

తను భోజనం చేసానని చెప్పినా—సురేష్ బలవంతం మీద యాదగిరి మళ్ళీ కూర్చున్నాడు.

రంగయ్య తాత చాలా రుచికరమైన వంటలు చేసాడు.

కోడి మాంసం చిప్స్, కోడిరోస్టు, గుమ్మడి పువ్వు వకోడి, జాంగ్రీ చేసాడు.

వంటలు బావున్నాయి అని మెచ్చుకుంటూ తిన్నారంతా.

ఉదయం పది గంటలు—

కావల్సిన సామాన్లు సర్దుకొని—దుర్గ, సురేష్ వ్యాన్ ఎక్కారు.

ఒంటి గంట ప్రాంతంలో వ్యాన్ సాగర్ చేరింది.

రిజర్వాయర్ లో సమకూరివున్న అపారమైన జలరాశిని చూసి దుర్గ మనసు ఆనందంతో ఉత్తుంగ తరంగంవలె ఎగిసిపడింది.

మానవ మేధస్సుకు ప్రతీకగా నిల్చిన ఈ మొదనరీ డ్యామ్‌ను చూసి మానవ దేహాలయం అని నెహ్రూ అన్న మాటలు గుర్తొచ్చాయి.

ఆంధ్ర, తెలంగాణాల్లో ఎన్నో ప్రాంతాలు సస్య

శ్యామలమయ్యాయి.

పొలాలనన్నీ
హలాల దున్ని
ఇలా తలాలో క్షేమం పండగ
జగానికంతా సౌఖ్యం నిండగా....

చటుక్కున మహాకవి గేయం గుర్తువచ్చిందామెకు.

ఔను! భారత దేశమంతటా ఇలాంటి దేవాలయాలను విరివిగా నిర్మిస్తే, ఆయన ప్రతిజ్ఞ నెరవేరి నిత్య మంగళం నిర్దేశిస్తూ, స్వర్ణ వాద్యములను సంరావించనూవచ్చు అనుకుంది.

విజయ్ విహార్ గెస్టు హౌస్‌లో రెండు రూములను బుక్ చేసారు.

గెస్టుహౌస్ గదులు బాగా నచ్చాయి దుర్గకు.

గదిలో కూర్చొని నదీ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. అపారమైన ఆ జలరాశి మధ్యలో పెద్ద పెద్ద పర్వతాలు పూర్తిగా మునగక తాము మానవజాతి అభ్యుదయానికి తమనుతాము త్యాగాన్ని చేస్తున్నామన్నట్లు— కొద్దికొద్దిగా తలలు పైకెత్తి చూస్తున్నాయి. అక్కడక్కడ చిన్న చిన్న బుట్టపడవల్లో నీళ్ళల్లో వున్న కొండల్లోకి వెళ్ళి యేవో సరుకులు తెచ్చుకుంటున్నారు.

కవిత్వంలో, శిల్పంలో, పురుగులో, పుష్పంలో, మెరుపులో, మేఘంలో, మనిషిలో సౌందర్యం ఆరాధించే దుర్గకు కృష్ణవేణిని చూస్తుంటే దివ్యానుభవం కలుగుతోంది.

పొడవాటి గాజు అద్దాల్లో నుంచి తదేకంగా నదిలోకి చూస్తున్న దుర్గను సమీపించి—"ఏమిటిలా చాలాసేపట్నుంచి చూస్తున్నావ్!" అన్నాడు సురేష్.

దుర్గ పులిక్కిపడి చూసి—"అంకుల్ ఇక్కడ్నుంచి నదిని చూస్తుంటే—అబ్బ ఎంత సౌందర్యంగా వుందో కదా! అంత జలరాశిలోను అలలు లేకుండా ప్రశాంతంగా తపస్సు చేసుకుంటున్న మౌన మునిలా యోగంలో వున్నదది, అందులో అక్కడక్కడ బుట్టపడవలు, చుట్టూ పహారా కాస్తున్న సైనికుల్లా కొండలు. ఎంత మనోహరంగా వుంది కదూ!" అన్నది పరవశించిపోతూ.

సురేష్ ఆమెవైపు జాలిగా చూసి—"అఁ మామూలుగానే వుంది ఇందులో పెద్ద గొప్పేం వుంది!" అన్నాడు చప్పరిస్తూ.

దుర్గ అతనివైపు విచిత్రంగా చూసింది.

తనలో సౌందర్యం లేనపుడు, సౌందర్యంకోసం ప్రపంచం అంతా వెతికినా ఎక్కడ కనపడదట. బహుశ ఇలాంటి వ్యక్తికే అయి వుండవచ్చు అనుకుంది.

దుర్గ అక్కడ్నించి లేచి వచ్చి సోఫాలో కూర్చుంది.

"సాగర్ అంతా యెపుడు చూద్దాం అంకుల్!" అడిగింది.

"ఇవేళ కుదరదు రేపు చూద్దాం!" అన్నాడు యేదో ఆలోచిస్తూ.

ఇంతలో యాదగిరి ఏ.పి. ట్రావెల్స్ అండ్ టూరిజం డిపార్టుమెంటు క్యాంటిన్ లోనుంచి భోజనాలు తెప్పించాడు.

బోయ్ వచ్చి—చీని ప్లేట్లల్లో మూడు భోజనాలు తెచ్చిపెట్టాడు.

భోజనం పర్వాలేదు బాగానే వుంది.

ముగ్గురూ ఆత్రంగా తిన్నారు. అప్పటికే భోజనం సమయం దాటి ఒక గంట అయింది.

భోజనాలయ్యాక త్వర త్వర గా సురేష్ బట్టలు మార్చుకొని "దుర్గా! నువ్వేదైన చదువుకుంటూ కాల క్షేపం చేయి. నేను మళ్ళీ సాయంత్రం 6 గంటలకు వస్తాను. ఒకే, యాదీ నన్ను పైలాన్ దగ్గర వదిలిపెట్టి తిరిగి నువ్వు విజయ విహార్ వచ్చేసేయ్. నేను సాయంత్రం ఏ ఆటోలోనో వచ్చేస్తాను" అన్నాడు.

ఇద్దరూ గబగబా రూంలోనుంచి బయటికి వచ్చేసారు.

సురేష్ మాటిమాటికి గడియారం చూస్తూ వుండడం కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది యాదగిరికి.

వ్యాన్ కదిలింది—

హిల్ కాలనీ మీదుగా—పైలాన్ స్థంభం దగ్గరకు వ్యాన్‌ను తీసుకొచ్చి సురేష్‌ను వదిలేసాడు.

ఏదైనా వ్యాపారం పనిమీద ఊరెళ్ళితే వారిద్దరూ కలిసి వెళ్ళారు, కానీ—ఇప్పుడు అలా కాకుండా అత నొక్కడే వెళ్ళడం యాదగిరికి ఆశ్చర్యం కలిగించింది.

వ్యాపారం పనిమీద వెళ్ళడం లేదని అతను అర్థం చేసుకున్నాడు.

అతను డ్యాం దగ్గర ఒక రిక్షా బేరం కుదుర్చుకొని రైటు బ్యాంక్ వైపు వెళ్ళిపోయాడు.

సురేష్ అటువైపు ఎందుకు వెళ్ళాడో అర్థంకాలేదు.

రైటు బ్యాంక్‌లో అతనికి కావల్సింది ఏముంది?

క్రొత్తగా ఒక బ్రోతల్ హౌస్ తెరిచారని తెలి సింది.

కానీ—పెళ్ళయిన తర్వాత కంపెనీ అమ్మాయిల వెంట తిరిగిన సంఘటనలు ఏమీ లేవు.

మరైతే ఎందుకు వెళ్ళినట్లు.

యాదగిరికి అతని ప్రవర్తన అంతకాని ప్రశ్నగా మిగిలిపోయింది.

వ్యాన్ తిరిగి విజయ విహార్ వైపు దూసుకెళ్ళింది.

5

రాత్రి ఏడున్నర దాటింది.

దుర్గ కిటికీలో నుంచి కృష్ణవేణిని చూస్తూ తిలక్ గారి "అమృతం కురిసిన రాత్రి" చదువుతూ కూర్చుంది. సురేష్ గదిలోకి వచ్చి—"సారీ దుర్గా లేటయ్యింది. బోర్ ఫీల్ అవుతున్నావా?" అడిగాడు ఆప్యాయంగా.

"అబ్బే లేదంకుల్! నాకు ఈ ఏకాంతం చాలా బావుంది!"

"దట్స్ గుడ్! నాకు కావాల్సింది నువ్వు ఆనందంగా వుండటమే. మనం భోంచేద్దామా!"

"ఊ!" అంటూ పుస్తకం మూసేసి లేచింది.

సురేష్ ఇంటర్ కమ్‌లో రూం నెంబర్ కు మీల్స్ తీసుకురమ్మని చెప్పి ప్యాంటు, షర్టు విడిచి—నైట్ డ్రస్ తొడుక్కున్నాడు.

క్షణాల్లో నాన్ వెజిటేరియన్ భోజనం వచ్చింది.

కబుర్లు చెప్పుకుంటూ ఇద్దరూ భోంచేసారు.

భోజనం తర్వాత సురేష్ సిగరెట్టు వెలిగించుకొని బెడ్ మీద వాలిపోయాడు.

విశాలమైన గదిలో డబుల్ కాట్స్ వున్నాయి. దుర్గ తన బెడ్‌ను దూరంగా లాక్కొని పడుకుంది.

"ఏమిటి, అప్పుడే నిద్రపోతున్నావా?" అన్నాడు తలత్రిప్పి అటువైపు చూస్తూ సురేష్.

"లేదు. పూర్కొనే పడుకున్నాను."

సురేష్ లేచి మరో సిగరెట్ వెలిగించి—అద్దం కిటికీ దగ్గరకి వెళ్ళాడు.

ఆకాశంలోని వేలవేల చుక్కలన్నీ నేలకు దిగి వచ్చాయా అన్నట్లు—లెక్కలేనన్ని దీపాలతో వెలుగు నగరంలా అలరారుతోంది ఊరు. దివిటీలు పట్టుకొని పహారాకాస్తున్న సైనికుల్లాగా 2 కి.మీ. వరకు డ్యాము కిరువైపులా ఫ్లోరోసెంట్ దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి.

ఈ దృశ్యం దుర్గకు అయితే మరీ బావుంటుందని— ఆమెను పిలిచాడు.

దుర్గ అంతవరకు అటువైపు చూడనేలేదు. అతను నిల్చున్నచోటుకు వచ్చింది.

సురేష్ డ్యామ్ మీది దృశ్యాన్ని చూపించాడు.

అదో కొత్త లోకంలా స్ఫురించింది. విచిత్రంగా కనిపించిందామెకు ఆ దృశ్యం.

ఆమె గుండెల కొండలలో ఆనందపు తటిల్లత, ఆమె నయనాల అంచులలో ఆనందపు ఉప్పెన, కానీ ఆమె ఆవేవి వ్యక్తం చేయలేకపోయింది. ఉత్తుంగ తరంగాల్లా ఎగిసిపడాల్సిన కృష్ణవేణికి ఆనకట్టవేసి ఆపేసినట్లు గంభీరంగా మార్చి—ఆమె ఆనందాన్నంతా ఫ్రీగా వ్యక్తం చేయలేకపోయింది.

'అంకుల్ యేమిటి ఉత్త జడపదార్థం, ఇంత అందమైన దృశ్యాలను చూసికూడ కామెంట్ చేయడంలేదు' అనుకుంది మనసులో.

ఆమె అనీజి ఫీలవడం సురేష్ గమనించాడు.

"ఏమిటిలా బిగుసుకు పోతున్నావు. బి. ఫ్రీ!"

"అబ్బే! అదేంలేదు అంకుల్!" తడబడింది.

"ప్రూ౯ నువ్వేం అనుకొంటున్నావో నాకు తెలుసు, అంకుల్ యేమిటి, ఈ త జడపదార్థం ఇంత అందమైన దృశ్యాలను చూసికూడ కామెంట్ చెయ్యడంలేదు, అని అంతే కదూ!"

దుర్గ ఆశ్చర్యపోయింది. తన మనసులో ఎలా అనుకుందో, ఉన్నదున్నట్లు అంకుల్ ఎలా చెప్పగలిగాడు. అదే విషయం అడిగింది.

"ఇందులో పెద్ద గొప్పేం లేదు. దీన్ని థాట్ రీడింగ్, అంటారు. కొద్దిగా ప్రయత్నిస్తే—ఎవరైనా దీన్ని నేర్చుకోవచ్చు. చెదిలే....నీ మనసులోని భావం థాట్ రీడింగ్ ద్వారా నేను తెలుసుకున్న విషయము ఒక్కటే కనుక-నువ్వు మనసులో అనుకున్నట్లు, ఇక్కడి దృశ్యాలను నేను కవీత్వీకరించి చెపుతాను."

"కవిత్వంగురించి ఎబిసిడిలు కూడ తెలియని నువ్వు—కవిత్వం ఏం చెబుతావు అంకుల్!" అంటూ నవ్వింది.

సురేష్ కళ్ళు ఎర్రగా మారిపోయాయి. అవమానంతో ముఖం జేవురించింది.

"నువ్వు ఇందాక చదివిన పుస్తకాలు ఏమిటి—?" అడిగాడు గంభీరంగా.

"అమృతం కురిసిన రాత్రి, మహాప్రస్థానం రెండూ చదివేను!"

"వాటి ముఖచిత్రం ఎలా వుంటుందో కూడ నాకు తెలియదు. అంటే నువ్వు నమ్ముతావా?"

"తప్పకుండా నమ్ముతాను! ఎందుకంటే—నీకు సాహిత్యం అంటే అభిలాష లేదు కనుక!"

"అక్కడే పొరపడుతున్నావు. నువ్వు చదివిన ఆ రెండు కవితా సంపుటాల్లోని గేయాలన్నీ నాకు కంఠత

వచ్చు!"

దుర్గ ఆశ్చర్యంగా చూసింది అతనివైపు. పచ్చి అబద్ధం చెపుతున్నాడనుకుంది.

"చస్తే నమ్మను!" అంది.

"నిన్ను నమ్మించాలంటే యేం చేయాలి."

దుర్గ ఒక్క-క్షణం ఆలోచించి—"ఆ రెండు కవితా సంపుటాల్లో నుంచి—ఏదైనా ఒక్క దాంట్లోని, ఒక్క గీతం కంఠత అప్పచెప్పాలి. అప్పుడే నువ్వు చెప్పింది నమ్ముతాను."

"రైట్, నేను ఒప్పుకున్నాను. ఏ కవిత అప్ప చెప్పాలో చెప్పు!"

"నీ ఇష్టం, ఏదైనా చదువు."

"నా ఇష్టం కాదు, నీ ఇష్టం. అప్పుడే నీకు నామీద నమ్మకం కుదురుతుంది."

దుర్గ క్షణంసేపు ఆలోచించి—"మహాప్రస్థానంలోని రెండవ గేయం పేరు యేమిటో చెప్పు? దాన్ని చదువు చూద్దాం" అంది.

సురేష్ క్షణంసేపు తల పైకెత్తి గది పై కప్పుకేసి చూశాడు. తలవంచి కళ్ళు మూసుకొని—రెండుసార్లు గట్టిగా ఊపిరి పీల్చి—వదిలి—

"గేయం పేరు 'ఐ' కరక్టేనా?"

"ఊఁ కరక్టే!"

"గేయం చదువుతున్నాను విను!"

"భూతాన్ని,
యజ్ఞోపవీతాన్ని,
విప్లవ గీతాన్ని నేను!
స్మరిస్తే పద్యం,

అరిస్తే వాద్యం,
అనల వేదిక ముందు అస్త్రనైవేద్యం,
లోకాలు,
భవభూతి శ్లోకాలు,
పరమేష్ఠి జాలాలు నా మహోద్రేకాలు,
నా ఊహ చంపేయ మాల,
రసరాజ్య డోల
గిరులు
సాగరులు, కంకేళికా మంజరులు,
ఝరులు నా సోదరులు!
నేనొక దుర్గం!
నాదొక స్వర్గం!
అనర్గళం, అనితర సాధ్యం నా మార్గం!"

సురేష్ అనర్గళంగా ఆ కవిత చదివి వినిపిస్తుంటే— దుర్గ నోరు విప్పి, విడ్డూరంగా అతనివైపు చూస్తూ వుండి పోయింది.

"ఇప్పటికైనా నా నమ్మకం కుదిరిందా! ఇంకొకటి చదివి వినిపించమంటావా?" అన్నాడు నవ్వుతూ.

"అక్కర్లేదు....అక్కర్లేదు, నమ్మకం కుదిరింది."

"ఊఁ మనమంటే యేమనుకున్నావ్! యూ హేవ్ అండర్ ఎస్టిమేటెడ్ మీ!"

"యూ వార్ రియల్లీ గ్రేట్ అంకుల్! ఇవన్నీ చదవడం వరకే గానీ—వాటి కంఠతా రావు. ఆ గేయాల మీద యెంత భక్తి వుంటే వాటిని కంఠతాపడతారు."

సురేష్ మరో సిగరెట్ వెలిగించాడు.

"అంకుల్ మన ఇంట్లోని లైబ్రరీలో మహాప్రస్థానం పుస్తకం లేదుకదా! నువ్వు ఆ కవితను బైహార్ట్ యెలా

చేయగలిగావు" తనకా పుస్తకం ఇంట్లో దొరక్క మొన్న నే విశాలాంధ్ర బుక్ హౌస్‌లో కొన్న విషయం గుర్తువచ్చి అడిగింది.

"పిచ్చి ప్రశ్న! లైబ్రరీ నుంచి తెచ్చి చదివాను!"

"ఐసీ!" దుర్గకు ఇంకా ఆశ్చర్యంగానే వుంది.

"దుర్గ! నీకు హిప్నాటిజం గురించి ఏమైనా తెలుసా?"

"ఊహూఁ నాకేమి తెలియదు. కాని — దాని గురించి విన్నాను. హిప్నటైజ్ అయిన వ్యక్తి ట్రాన్స్‌లోకి వెళ్ళిపోతాడట, చాలా ఆనందంగా వుంటుందట, అలా తరచుగా హిప్నాసిస్‌లోకి వెళ్ళిన వ్యక్తి మెదడు పాదరసంలా పనిచేస్తుందట."

"నువ్వు విన్నది కరెక్టే! హిప్నాటిజం నాకు తెలుసు నన్నే విషయం నీకు తెలుసా?"

ఆనందంగా, ఆశ్చర్యంగా చూసింది దుర్గ అతనివైపు.

"నీకు హిప్నాటిజం కూడా తెలుసా?"

"చేసి చూపించమంటావా?"

"ఊఁ!"

"ఎవరిని హిప్నటైజ్ చేయాలి?"

"ఇంకెవరిని, నన్నే!"

"హిప్నాసిస్‌లోకి వెళ్ళడానికి సంసిద్ధంగా వున్నావా?"

"నేను సంసిద్ధంగా లేకపోయినా చేయగలవా?"

"ఊహూఁ!"

"అందుకే నేను సంసిద్ధంగా వున్నాను."

"ఓ.కే. లెటజ్ స్టార్ట్! నువ్విలా ఈ మంచంమీద కూర్చో!"

ఆమె వచ్చి మంచంమీద కూర్చుంది.

"కళ్ళు మూసుకో!"

కళ్ళు మూసుకుంది.

"బాగా ఊపిరిపీల్చి క్రమంగా వదలాలి.... ....రెండు నిమిషాల దాక!"

దుర్గ క్రమంగా గాలి పీలుస్తూ.... ....వదులుతోంది.

సురేష్ గదిలోని లైట్లు ఆర్పేసి—డిమ్ లైటు వెలిగించాడు. గదిలో మసక మసకగా వెలుతురు.

"దుర్గా! యువార్ ఇన్ డీప్ స్టేట్ ఆఫ్ రిలాక్సేషన్ ....యువార్ ఇన్ డీ........ప్ స్టేట్ ఆఫ్ రిలాక్సేషన్!" 'డీ'ను రాగయుక్తంగా లాగుతూ అనేకసార్లు అన్నాడు.

"నీ మనస్సు యెంతో ప్రశాంతంగా, హాయిగా, సుందర వనాల్లో విహరిస్తున్నట్లు వుంది. హా....యిగా.... హాయిగా....నీ కెటువంటి బాధలు, భయాలు లేవు. హాయిగా ఉన్నావు. నీ మనస్సు తేలికగా దూదిపింజలా అయిపోతోంది! నిద్రపో హాయిగా....హాయిగా, నిద్రలోకి జారిపో, ఏవో....ఏవో లోకాలకు....నీ ఇష్టమైన లోకాలకు వెళ్ళిపో....నిద్రలోకి జారిపో...."

దుర్గ కూర్చుని నిద్రలోకి జారిపోయింది.

"స్....స్....స్....స్లీప్!" అన్నాడు గట్టిగా.

దుర్గ కూర్చున్నదల్లా తపీమని మంచంమీద పడిపోయింది.

"దుర్గా! నువ్వు నేను చెప్పినట్లు వింటావు. నేనే నీ మనస్సుకు అధిపతిని. నువ్వు నే నేది చెప్తే అది చేస్తావు.... నే నేం చెప్తే అది చేస్తావు...."

దుర్గ సుషుప్తావస్థలోకి వెళ్ళిపోయింది.

"దుర్గా నువ్వొక పాట పాడతావు....నీ కిష్టమైన

పాట చాలా శ్రావ్యంగా పాడతావు."

దుర్గ పాడటం ప్రారంభించింది. సురేష్ టేప్ రికార్డర్ ఆన్ చేసాడు.

"చౌదవీకా చాంద్ హో....యా ఆఫ్ తాబ్ హో..."

చాలా శ్రావ్యంగా ఒరిజినల్ సాంగ్‌లా పాడింది.

ఆమె పాడింది రికార్డయ్యింది.

సురేష్ ఆమెనొక ప్రశ్న అడిగాడు.

"దుర్గ! నీకు తెలుగులో అభిమాన నటుడెవ్వరు?"

"ఎన్.టి. రామారావు!" తడుముకోకుండా చెప్పింది.

"అలాగా! ఆయన రాజకీయ ఉపన్యాసాలు నువ్వెప్పుడైనా విన్నావా?"

"ఊఁ విన్నాను."

"ఇప్పుడు నువ్వు లక్షలాది ప్రజలముందు ఒక బహిరంగ సభావేదికమీద వున్నావు. నీముందు చాలా పవర్ ఫుల్ మైక్రోఫోన్లున్నాయి. ఆ లక్షలాది ప్రజల నుద్దేశించి—నువ్వు అనర్గళంగా—ఎన్. టి. రామారావుగారిలాగా ఉపన్యాసం ఇస్తావు—ఊఁ స్టార్ట్!"

దుర్గ మంచంమీది నుంచి లేచి నిలబడింది.

తన యెదురుగా వున్న రెండు మైకులను రెండు చేతిలతో పట్టుకొని — జనాన్నంతా ఒకసారి తేరిపార చూసి—"ఆకాశం దద్దరిల్లిందా!... నేల ఈనిందా.... సముద్రం ఉప్పొంగిందా? ఏమిటీ జనచైతన్యం! ఏమిటీ ఉత్తుంగ తరంగ ఉత్సాహం! ఏమిటీ అభిమాన వెల్లువ!"

అంటూ దుర్గ ప్రసంగం నయాగరా జలపాతంలా కొనసాగుతోంది. మాడ్యులేషన్ మొత్తం రామారావును పోలివుండటం సురేష్‌కు ఆశ్చర్యం కలిగించింది. గొంతును మిమిక్రీకళాకారుడిగా మార్చేసింది.

ఆమె ఉపన్యాసం ధారాళంగా అలా ఒక గంట సేపు కొనసాగింది. ఆ ఉపన్యాసంలో ఎక్కడా ఫుల్ స్టాపులు కామాలు లేవు. గంగా ప్రవాహంలా వుంది.

దుర్గ అసర్గళ వాక్పటిమకు సురేష్ ఆశ్చర్యపోయాడు.

ఆమెలో ఇంకా యెన్నో ట్రిక్కులు చేయించాలనుకున్నాడు. కానీ—సమయం వృధా చేయటం ఇష్టంలేక అతని మనసులో వున్న మరో ఆలోచనను అతను అమలు చేయడానికి నిర్ణయించాడు.

ఆమెను నిద్రలోకి జారిపొమ్మని సజెషన్ యిచ్చాడు.

దుర్గ నిద్రిస్తోంది. ఆమె నిద్రలో అందంగా గోచరిస్తోంది. రింగుల వెంట్రుకలు నుదిటిమీద పడి అల్లల్లాడుతున్నాయి.

ఆమెను ఆ పరిస్థితిలో చూసిన సురేష్ మెదడులో కామనాడులు ప్రకోపించాయి. అతను దుర్గను అనుభవించడానికి నిర్ణయించుకున్నాడు.

"దుర్గా నువ్వు చాలా అందంగా ఉంటావు! యామ్ ఐ కరెక్ట్?"

"ఆఫ్ కోర్స్!"

"నువ్వు వెంటనే నీ జాకెట్టుతీసి అవతల పరేస్తావు!"

దుర్గ క్షణంసేపు నిశ్చేష్టురాలయింది.

"నువ్వు వెంటనే నీ జాకెట్టుతీసి అవతల పరేస్తావు!" గట్టిగా చెప్పాడు.

ఆమె చకచకా తన జాకెట్ హుక్స్ తీసి అవతల పారేసింది.

ఆమె పూర్తిగా సబ్ కాన్షియస్‌లో ఉంది. ఆ పరిస్థితిలో ఆమెకు సూచనలిచ్చే వ్యక్తి ఏ పని చెప్పినా చేస్తుంది.

సురేష్ పాశవిక సూచనలివ్వడం మొదలుపెట్టాడు.

"నీ ఓణితీసి అవతల పారేయ్!" సజెషన్ ఇచ్చాడు.

ఆమె చాల సిన్సియర్ గా యెటువంటి సిగ్గు ఎగ్గులు ప్రదర్శించకుండా తన ఒంటికి చుట్టుకున్న ఓణితీసి మంచం క్రింద పడేసింది.

దుర్గ లంగా, బ్రాతో మంచంమీద వెల్లకిలా సబ్ కాన్షియస్ స్థితిలో ఉంది.

బ్రా కూడ తీసేయమని సజెషన్ ఇద్దామనుకున్నాడు. కానీ___ఎందుకో తనా సజెషన్ ఇవ్వలేకపోయాడు.

ఆ స్థితిలో దుర్గ చాలా అందంగా గోచరిస్తోంది.

సురేష్ కళ్ళు కామంతో నిండిపోయాయి.

మన్మథుడు అతనిమీద లెక్కలేనన్ని బాణాలు వేసి బాధ పెడుతున్నాడు.

"దుర్గా, నేను నీతో సృష్టికార్యం జరుపుతాను. నువ్వు అభ్యంతరం చెప్పకూడదు. నిన్ను నాకు అర్పించేసుకో! నిన్ను నాకు అర్పించేసుకో!"

"నో! ఇంపాజిబుల్. అదేనాటికి జరగదు. నువ్వు లాంటి పనికి పూనుకుంటే నీ ప్రాణాలు తీస్తాను" దుర్గ సుషుప్తావస్థలోనే మాట్లాడుతుంది.

సురేష్ ఆశ్చర్యపోయాడు. ఇటువంటి నెగటివ్ సమాధానం వస్తుందని కలలోకూడా ఊహించలేదతను. కింకర్తవ్యమేమిటో అతనికి వెంటనే అర్థంకాలేదు.

"ఆల్ రైట్! నీకిష్టం లేకపోతే మానెయ్! ఊఁ ఈ జాకెట్ తొడుక్కో!" దుర్గ తీసి పారేసిన జాకెట్ను ఆమె చేతికందించాడు.

దుర్గ ట్రాన్స్‌లోనే జాకెట్ తొడుక్కుంది.

కాసేపటి తర్వాత దుర్గ హిప్నాసిస్ లోనుంచి బయటి

వచ్చింది.

"ఏమిటి దుర్గా, త్వరగా నిద్రపోయావేంటి?" అడిగాడు సురేష్.

"ఔను, ఉన్నట్టుండి ఇలా నిద్రపట్టిందేమిటి?"

సురేష్ నవ్వాడు—

"అయితే నీకు జరిగిన విషయాలు ఏవీ గుర్తులేవన్నమాట."

"ఊహూఁ నాకేం గుర్తులేదు."

సురేష్ ఊపిరి పీల్చుకున్నాడు.

"దుర్గా నువ్వొక అద్భుత ఉపన్యాసకురాలివి ...నువ్వు చాలా బాగా మాట్లాడగలవు?"

"నేనా? నాకసలు ఉపన్యాసాలివ్వడం చేతకాదు. ఒకసారి యేమైందో తెలుసా? అవి నేను ఇంటర్ మీడియట్ చదివే రోజులు. కాలేజీలో డిబేట్ కాంపిటిషన్ పెట్టారు. బలవంతంగా నా పేరు లిస్టులో వ్రాయించి నన్ను ఉపన్యాసం ఇవ్వమన్నారు. నేను స్టేజిమీదకి ఎక్కి నిలువునా వణికిపోసాగాను. ప్రాణాలు పోతాయా అన్నంత టెన్షన్! నిమిషం గడిచింది, నేనేం మాట్లాడలేదు. 'ఊఁ ఏదైనా మాట్లాడు', వెనకగా యెవరో విసుక్కుంటున్నారు. అంతే! వాఁ అంటూ యేడుపు లంకించుకున్నాను. అదీ, నా ఉపన్యాస పాటవం!" అంటూ నవ్వింది దుర్గ.

"దుర్గా! నీలో అంతర్గతంగా మహాశక్తి ఉందికానీ— దాని వెలికి తీసేవారు లేక — నీ శక్తిసామర్థ్యాలన్నీ అడవిగాచిన వెన్నెల్లా వృథా అయినాయి!"

"అంకుల్! ఆపు నీ ముఖస్తుతి, ఇటువంటివి నాకు ఇష్టం ఉండవు."

"ముఖస్తుతి కాదు దుర్గా! కావాలంటే—నీ శక్తి సామర్థ్యాలు యెటువంటివో నువ్వే స్వయంగా చూడు" అంటూ టేప్ రికార్డర్ ఆన్ చేశాడు.

హిప్నాసిస్‌లో తను పాడిన "చౌదవీకా చాంద్ హో" అనే పాట, తర్వాత, ఎన్.టి.ఆర్. ఉపన్యాసం వరసగా విని ఆశ్చర్య ఆనందాతిశయాలను పొందింది.

ఆమె మళ్ళీ మళ్ళీ తను పాడిన పాటను విని ఆనందించింది.

6

ఉదయం ఆరు గంటలు—

దుర్గ నిద్రలో నుంచి మేల్కొని లైట్ ఎక్సర్‌సైజు చేసి — స్నానాదికాలూ ముగించుకొని గదిలో నుంచి బయటకు వచ్చింది.

విజయ్ విహార్ లాన్‌లో గార్డెన్ చైర్‌లు వేసి ఉన్నాయి. వెళ్ళి కూర్చుంది. ఎదురుగా పెద్ద పెద్ద అశోక వృక్షాలు, ముసుగు వీరుల్లా నిల్చున్నాయి. లైన్ బార్డర్ మొక్కలు — రెండువైపులా తారు రోడ్డు, మధ్యలో పాడవాటి వాటర్ ట్యాంక్—మధ్యలో ఫౌంటెన్స్ దగ్గరలో ఉన్న సత్యనారాయణస్వామి దేవాలయంలో నుంచి—"కౌసల్యా, సుప్రజా రామా పూర్వ సంధ్యా ప్రవర్తతే...." సుప్రభాతం మందకొడిగా వినిపిస్తోంది.

వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంది-క్యాంటీన్ వర్రాడు తెచ్చిన కాఫీ త్రాగి—ప్రక్కనే ఉన్న త్రోక రెల్స్ పాట్రికు వెళ్ళింది.

అక్కడొక పెద్ద నీటి కొలను ఆ నీటి కొలనుచుట్టూ ఏవేవో చెట్లు.... చెట్లక్రింద ఇసుక. కొలనుచుట్టూ పెద్ద గోడ.

దుర్గ వెళ్ళి గోడ యెక్కి నిలబడింది. అక్కడ మొసళ్ళను పెంచుతున్నారు. కొలనులో నుంచి మొసళ్ళు బయటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నాయి. మొసళ్ళు చాలా భయంకరంగా ఉన్నాయి.

ప్రొద్దున్నే టూరిస్టులుకూడ ఇంకా యెవ్వరూ రాలే దక్కడికి. దుర్గ ఒక్కదానికి ఆ భయంకరమైన జంతువుల మధ్య భయం వేసింది. ఒక్కొక్క మొసలి పది నుంచి పన్నెండు అడుగుల పొడవు ఉన్నాయి.

దుర్గ వాటి కదలికలను చూసి ఆనందిస్తోంది.

సురేష్ దుర్గను వెతుక్కుంటూ అక్కడికి వచ్చాడు.

దుర్గ అతన్ని చూసి ఆనందించింది.

"అంకుల్, ఇక్కడ మొసళ్ళు చూశావా? ఎంత భయంకరంగా ఉన్నాయో?" అంటూ చూపించింది.

"ఓ.స్, ఇవా!" అంటూ చూసాడు.

సురేష్ గోడ ఎక్కి కూర్చున్నాడు.

అక్కడ ఎర్ర అక్షరాలతో పెద్ద బోర్డు రాసి పెట్టారు—"డేంజర్! డోంట్ క్రాస్ ది వాల్!" అని.

"దుర్గా! నేనొక అద్భుతం చేయనా?"

"ఏం అద్భుతం చేస్తావు?"

"చెప్తే నువ్వొద్దంటావు! నేనేం చేస్తానో నువ్వే చూడు."

"అంకుల్! నీకు దండం పెడ్తాను అలాంటి రిస్కులు తీసుకోమాకు!"

"రిస్కు లేదు! ఏమిలేదు. నువ్వు చూస్తూవుండు నేనేం చేస్తానో!" అంటూ గబగబ బట్టలన్నీ వూడదీసి—గోడ దూకాడు.

"అంకుల్! ఏం చేస్తున్నావు, మొసళ్ళు చాలా

ప్రమాదకరమైనవి. అటువైపు వెళ్ళకు!" అంటూ అరవసాగింది.

సురేష్ గాబరగా వెళ్ళి ఆ నీటి కొలనులో దూకాడు.

దుర్గ ఆశ్చర్యపోయింది. ఆమెకు భయంకూడా వేసింది. సురేష్ ఇక బ్రతకడనుకుంది. మొసళ్ళన్నీ ఒక్కసారిగా అతనిమీద పడ్డాయి.

దుర్గ కళ్ళు మూసుకుని భూనభోంతరాళాలు దద్దరిల్లేట్లు కెవ్వున కేక వేసింది.

నిమిషం తర్వాత—సురేష్ కొలనులోనుంచి బయటికి వచ్చాడు. మొసళ్ళన్నీ భయంవల్లో మరి దేనికో ఓ మూలకు చేరిపోయాయి.

సురేష్ నవ్వుతూ వచ్చాడు.

మొసళ్ళు అతన్ని యేటువంటి హాని జరపకుండా వదిలి వేయడం దుర్గకు ఆశ్చర్యం కలిగించింది — అదే అడిగింది.

అతను 'అసలు' విషయాన్ని దాచేసాడు.

"దుర్గా! అందరూ అనుకుంటున్నట్లు మొసలి ప్రమాదకరమైన జంతువుకాదు. అది మాంసాహారి, కాదనను. ఇది మొదట కీటకాలను, తరవాత చేపలను, కప్పలను, ఎండ్రకాయలను మొదలైనటువంటి వాటిని తింటుంది. మనుష్యులనుకూడ తింటే తినవచ్చు, కానీ—మొదట దానికి అలవాటు కావాలి కదా! ఈ మొసళ్ళు ఇంతకుముందే మనిషిని తినడానికి అలవాటు పడివుంటే — బహుశా ఈ పాటికి నన్ను అవి తిని ఉండేవి. అవి ఇంతవరకు మనిషి మాంసాన్ని భుజించి ఉండవని నేను వూహించాను. నా ఊహ నిజమే అయింది. ఏది యేమైనా ఇది సాహసోపేతమైన చర్య!"

"కరెక్ట్ అంకుల్! కెమెరా గదిలో వదిలేసి వచ్చాను, కానీ — లేకపోతే — ఫోటోలు తీసేదాన్ని!"

"నీ మొహం కదూ! భయంతో కళ్ళు మూసుకున్న దానివి, కేకలు పెట్టిన దానివి, నువ్వు ఫోటోలు తీస్తావా?" ఇద్దరూ నవ్వుకున్నారు.

తర్వాత ప్రక్కనే ఉన్న లేళ్ళ పార్కువైపు దారి తీసారు.

అక్కడ లేళ్ళను చూసి తిరిగి వాళ్ళు విజయ విహార్ కు దారితీసారు.

7

మధ్యాహ్నం పన్నెండు గంటలు.

యాదగిరి, సురేష్, దుర్గ వ్యాన్ లో రైటు బ్యాంక్ కు బయలుదేరారు. అక్కడినుంచి వాళ్ళకు 1-30 గంటలకు లాంచిలో నాగార్జున కొండకు బయలుదేరాల్సి ఉంది.

దారిలో ఎర్త్ డ్యామ్ దగ్గర అందమైన పార్కు కనిపించింది. "యాదగిరి ఇక్కడ వ్యాన్ కాస్సేపు ఆపు! కాస్సేపు పార్కు చూసి వెళ్దాం!" అన్నాడు

యాదగిరి వ్యాన్ ఆపాడు.

ముగ్గురూ వ్యాన్ దిగి పార్కులోనికి వెళ్ళారు.

పార్కులో ఎన్నో రకాల మొక్కలున్నాయి. పార్కు చుట్టూ పెద్దగా పెంచిన అశోక వృక్షాలు గుల్ టోవ్, మందార, బతాని పూలతీగలు గులాబి, జినియా, లిల్లీస్, పార్కు మధ్యలో పిల్లనగ్రోవి ఊదేట్లూ మురళీకృష్ణుడి అందమైన శిలావిగ్రహం.

దుర్గకు ఆ పార్కు వాతావరణం ఎంతో నచ్చింది. మురళీ కృష్ణుడి విగ్రహం చెంత నిల్చుని ఒక ఫోటో

తీయించుకొని బయలుదేరారు.

వ్యాన్ కదిలింది. అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ 10 - 12 - 1955 నాడు నాగార్జున సాగర్‌కు శంకుస్థాపన దినోత్సవ చిహ్నంగా ప్రతిష్ఠింపబడిన పైలాన్ పిల్లర్ దగ్గరికొచ్చారు.

చుట్టూ అందమైన పార్కు, పార్కు మధ్యలో పొడవాటి రాతిస్తంభం. దుర్గ అక్కడొక ఫోటోలో దిగింది.

యాదగిరిని వ్యాన్ తీసుకుని కాస్త ముందుకెళ్ళమని చెప్పి—సురేష్, దుర్గ డ్యామ్ మీదుగా నడుచుకుంటూ సుందర మానవ నిర్మిత బహుళార్థ సాధక సరోవరాన్ని చూస్తూ ముందుకు నడిచారు.

ఆరువందల మీటర్ల క్రింది భాగంలో దాదాపు ఏడు వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తి తయారయ్యే ఓ పెద్ద జలవిద్యుత్ కేంద్రం. ఆ కేంద్రంలో ఉన్న టర్బైన్‌లు తిరగడానికి కావల్సిన నీరు, రిజర్వాయర్ నుండి—పెన్ స్టాక్ పైపులగుండా వెళుతూంది. "స్ .... స్ ...." మంటూ పెద్ద నీటి శబ్దం. దుర్గ మనస్సు ఆనందంతో పులకించింది, అక్కడి వాతావరణం చూసి.

మధ్యాహ్నం ఒంటిగంటా ముప్ఫయి నిమిషాలు.

రైటు బ్యాంక్ నుండి నాగార్జున కొండకు వెళ్ళే లాంచ్ ఎక్కారు ముగ్గురూ.

లాంచ్‌లో దాదాపు రెండువందల మంది టూరిస్టులు రకరకాల వయస్సులవాళ్ళు, కేరింతలు కొడుతూ-పాటలు పాడుతూ....జోక్స్ వేసుకుంటూ అపారమైన ఆ జలరాశిని చూస్తూ సంభ్రమాశ్చర్యాలతో యాత్రికులు విహారయాత్ర చేస్తున్నారు.

దుర్గ లాంచ్‌లో ఉన్న సీట్లలో కాకుండా పైన డెక్

క్కడైనాక్యులర్ లో నుంచి ప్రకృతి సౌందర్యాన్ని లకిస్తోంది. అన్నివైపుల నల్లమలై కొండల శాఖలు స్తరిల్లి శోభాయమానంగా ఉన్నాయి.

ఇపుడు తాను ప్రయాణిస్తున్న నీటి క్రింద అడుగు గాగంలో ఒకనాడు ఇక్ష్వాకులు పరిపాలించిన విజయపురి నగరం ఉన్న విషయం గుర్తొచ్చి—దుర్గ మనసు బాధతో లవిల లాడింది. చాలా కాలం వరకు ఈ లోయలో పురా త్వ సంపద ఉన్న విషయం ఎవరికీ తెలియదు. సర్వే ఫ్ ఇండియాలో పని చేసిన ఏ. ఆర్. సరస్వతిగారు నిని కనుగొనేంతవరకు సభ్య ప్రపంచానికి ఈ విషయం తెలియదు.

ఇక్కడ జరిపిన త్రవ్వకాలలో బుద్ధుని విగ్రహాలు తర అనేక గుర్తులు, సున్నపురాయి చెక్కడాలు దొరి గాయి. త్రవ్వకాలలో బయల్పడిన నగరం కృష్ణానది టిలో మునిగిపోయినందుకు ఇక్కడి విగ్రహాలను, ృణ్మయ పాత్రలు, రాతియుగం నాటి అనేక ఆయు ాలు, ఇతర గుర్తులను, కట్టడాలను ప్రక్కనే నాగార్జున ొండకు తరలించి—అక్కడొక పెద్ద మ్యూజియం ట్టించి—భద్రపరచారు.

లాంచ్ నాగార్జున కొండకు చేరుకుంది.

యాత్రికులంతా బిలబిల మంటూ లాంచ్ దిగి—నీటి ధ్య చిన్న దీవిలా ఉన్న ఆ కొండమీద అడుగు పెట్టారు.

దుర్గ సురేష్, యాదగిరిలతో పాటు ప్రక్క ప్రక్కనే డుస్తూ అక్కడి పురాతన సౌందర్యాన్ని చూసి ఆనం స్తోంది.

కాసేపట్లో వాళ్ళు మ్యూజియం సమీపాని

కొచ్చారు.

దుర్గ సురేష్ కొరకు చూసింది.

అతను అక్కడ కనిపించలేదు.

"యాదగిరి! అంకుల్ కనిపించడంలేదు. ఎక్కడికి వెళ్ళాడు!" ఉన్నట్టుండి అతను మాయమవటంతో అడిగింది.

యాదగిరి కూడ ఆశ్చర్యపోయాడు.

"ఏమో! నేను కూడా గమనించలేదు. ఇక్కడే యెక్కడో ఉండివుంటాడు. పదండి, మనం వెళ్ళి మ్యూజియం చూద్దాం!" అంటూ యాదగిరి మ్యూజియం లోపలికి దారితీశాడు.

దుర్గ అతన్ని అనుసరించింది.

ఎంట్రెన్స్‌లోనే మ్యూజియం కి ప్లాన్ అత్యద్భుతంగా ఉంది. త్రవ్వకాలలో లభ్యమయిన ప్రదేశాలను కొండమీదకి మార్చి అక్కడ ప్రతిష్ఠించారు. వాటి మోడల్స్ బాగున్నాయి. నిజానికి మ్యూజియం మొత్తం తిరిగి చూడటానికి ఉన్న ఒక గంట సమయం చాలదు.

ఆ మ్యూజియం గాలరిలలో ఎన్నోరకాల ప్రాచీన బంగారు, వెండి ఆభరణాలు, నాణాలు, సున్నపురాతి చెక్కడాలు మతపరమైన ఉత్సవాలలో ఉపయోగించిన బంగారు వెండి వంట పాత్రలు ఉన్నాయి.

కుడిచేయి విరిగిపోయిన బుద్ధుని ప్రతిమ, అత్యంత ఆకర్షణీయంగా ఉంది__ఈ విగ్రహం దాదాపు 3 మీటర్ల పొడవు ఉంది.

గౌతమబుద్ధుని పుట్టుక. మహానిష్క్రమణం వంటి బుద్ధుని జీవితంలోని ముఖ్య ఘట్టాలెన్నో శిలారూపంలో అక్కడున్నాయి.

రాతియుగపు నాటి మానవుడు ఉపయోగించిన ఆయుధాలు ఎన్నో మనకు అక్కడ కనిపిస్తాయి. చెట్ల కొమ్మలను బరిసెలుగా ఉపయోగించిన ఆయుధాలుకూడా ఉన్నాయి.

మెయిన్ గ్యాలరీలో బుద్ధుని జీవిత చరిత్ర, జాతక కథలను తెలియజేసే సున్నపురాతి చెక్కడాలు సుందరంగా ఉన్నాయి.

దుర్గకు ఆ మ్యూజియంలో ఇంకాస్సేపు గడపాలనిపించింది. కానీ—మరో అరగంటలో లాంచీ తిరిగి వెళ్ళిపోనున్నదని యాదగిరి హెచ్చరించడంతో—దుర్గ అయిష్టంగానే మ్యూజియంలో నుండి బయటికొచ్చింది.

నీటిలో మునిగిపోయే ప్రమాదమున్న స్నానవాటికా, మహాస్తూపం, స్వస్తిక స్తూపం, హారతి దేవాలయం, కార్తికేయ దేవాలయం మొదలైనవాటి పునర్ నిర్మాణాలను ఆదరబాదరగా చూసి—లాంచ్ దగ్గరికొచ్చేసారు.

సురేష్ యెక్కడ తిరుగుతున్నాడో వారికి అంతుబట్టలేదు.

8

దుర్గ కృష్ణవేణిని చూస్తూ చాలాసేపు గడిపి—రాత్రి నిద్ర కుపక్రమించింది.

నిద్ర మెలుకవ కానీ—సుషుప్తావస్థలో దుర్గ ఒక విచిత్రమయిన పరిస్థితిని ఎదుర్కొంది.

కొంతమంది స్త్రీ పురుషులు వచ్చి—తనను నానా అల్లరి పెట్టారు. వాళ్ళు స్త్రీ పురుషుల ఆకారంలో ఉన్న ప్రేతాత్మలు. ప్రేతాత్మలన్నీ సూక్ష్మ ఆకారంలో ఉన్నాయి.

ఆ ప్రేతాత్మలన్నీ తనను చూరోచ్చెట్టి—సురేష్ గుణగణాల గురించి—అతని దివ్యసాహసాల గురించి పొగిడి—తన శరీరాన్ని సురేష్‌కు అర్పించమని కోరుతూ—అలా చేస్తే తనకు ధన ధాన్య కనక వస్తువాహనాలతో పాటు ఉత్తమగతులు కలుగుతాయని పదే పదే చెప్పి తనను కన్విన్స్ చేయడానికి ప్రయత్నించాయి.

దుర్గ సుషుప్తావస్థలో నే అలా చేయడానికి నిరాకరించింది.

ప్రేతాత్మలకు కోపం వచ్చింది.

ఒక ప్రేతాత్మ కొరడా తీసుకొని కొట్టడానికి ఉద్యుక్తురాలయింది.

మరొకటి భయంకర ఆకారం దాల్చి తనను భయపెట్టడానికి ఉపక్రమించింది.

ఇంకొకటి తనను వివస్త్ర చేయాలని చూసింది.

అంతే!

దుర్గ నోట్లోంచి—భగవద్గీతలోని శ్లోకాలు గంగాఝురీలా బయటికొచ్చాయి.

మధుర శబ్ద తరంగాలతో ఆ గది అంతా నిండిపోయింది.

ఆ శబ్దాలు పిశాచాలకు కర్ణకఠోరంగా తోచాయి.

అంతే!

ప్రేతాత్మలన్నీ తుపాకీ శబ్దంవిన్న కొంగల్లా చెల్లాచెదురై పారిపోయాయి.

ఆ తర్వాత దుర్గకు సుఖంగా నిద్రపట్టింది.

9

ఉదయం తొమ్మిది గంటలు.

సాయంత్రం వస్తాను అని దుర్గకు చెప్పి—సురేష్ ం

రోజు కూడా నాగార్జున కొండకు లాంచీలో బయలుదేరాడు.

సాధారణంగా నాగార్జున కొండకు వెళ్ళేవాళ్ళంతా—కొండమీద ఉన్న మ్యూజియంను చూడటానికి వెళ్లారు. కాని—సురేష్ మ్యూజియంను చూడటానికి వెళ్ళడంలేదు.

అతనొక అత్యంత రహస్య ప్రదేశానికి వస్తున్నాడు.

ఆ ప్రదేశం మ్యూజియానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది.

అక్కడొక బండరాతి గుహ ఉంది.

ఆ గుహలో సాయినాథ్, అతని సేవకురాలు గంగావతి ఇద్దరూ ఉంటారు.

ఆ గుహలో నిలువెత్తు దేవీ విగ్రహం వుంది.

వాళ్ళిద్దరూ మంత్రోపాసకులు.

తంత్ర విజ్ఞానాన్ని వాళ్లు కాచి వడపోసారు.

ఆ గుహలో తంత్రానికి కావల్సిన మూలికలు, మాలికలు, హోమ ద్రవ్యాలు, తర్పణ వస్తువులు యెన్నో వున్నాయి.

వారికి కావల్సిన మూలికలు ఆ కొండమీద విశేషంగా లభ్యమౌతాయి. అందుకే వాళ్ళు ఈ కొండను కేంద్రంగా చేసుకున్నారు.

దివ్యదృష్టి, కర్ణపిశాచి, ఉచ్ఛిష్టగణపతి, చేతబడి, మొదలైన విద్యలన్నీ వీరికి కరతలామలకం.

భౌతికమయిన అవయవాలతో చూడలేని విషయాలను సాయినాథ్ చూడగలుగుతాడు. ప్రపంచంలో ఎవరు, ఎక్కడ, ఏం మాట్లాడుకుంటున్నారో అతను కావాలను

ఉంటే కర్ణపిశాచి ద్వారా వినగలడు. జూదములో, వివాదములో, యుద్ధములో పెద్దదైన చోట్ల తేలిగ్గా గెలుపొందుటకు అతని దగ్గర విద్యలున్నాయి. మానవుని కుదముట్టించాలన్నా అతనికి తృణ ప్రాయం.

ఈ విద్యలన్నీ నేర్చుకొని గొప్పవాడిని కావాలనే ఉత్సుకత సురేష్‌కు ఉంది.

ఇప్పటికే అతను కొన్ని చిన్నచిన్న విద్యలు నేర్చుకో గలిగాడు.

ఉదయం పదకొండు గంటలు.

ఎండ మండిపోతోంది.

సురేష్ తుప్పల్లో నుంచి, రాళ్ళలో నుంచి, ఎగుడు దిగుడు దారుల్లోనుంచి, దీక్షగా నడుస్తున్నాడు. కాదు— దాదాపు పరుగెడుతున్నట్టున్నాడు. సాధారణంగా మాన వులు ఎవ్వరూ రారు అటువైపు.

దారిలో చిన్న చిన్న రాతిగృహాలు, ఏవో గుహ్య శిథిలావస్థలో ఉన్నాయి.

పరిశోధన నిమిత్తం చేసిన త్రవ్వకాలు, బౌద్ధచైత్య గృహాలు మండపాలు. రీ కన్‌స్ట్రక్టెడ్ మాన్యుమెంట్స్.

ఇరవై నిమిషాల్లో అతను సాయినాథ్ గుహను చేరుకోగలిగాడు.

అప్పుడు—

సాయినాథ్, గంగావతి యిద్దరూ హోమం చేస్తు న్నారు.

సురేష్ యెండలో నడిచిరావడంవల్ల చెమటతో పూర్తిగా తడిసిపోయాడు—ఆ గుహలో ఎంత చల్లగా ఉందంటే—ఎయిర్ కండిషన్డ్ గది కూడా ఎందుకూ పనికిరాదు. కృష్ణవేణి తరంగాల చల్లటిగాలి అలలు

అలలుగా సరాసరి ఆ గుహాలోకే వీస్తోంది. సురేష్‌కు ప్రాణం లేచ్చివచ్చినట్లయింది.

అక్కడ సింహాసనంలా ఉన్న ఓ గద్దెమీద ఆసీను డయ్యాడు.

హోమం ముగించుకొని—సాయినాథ్, గంగావతులు లేచి నిలబడ్డాడు.

సురేష్ వెళ్ళి సాష్టాంగ నమస్కారం చేశాడు.

సాయినాథ్ "సకల విద్యాప్రాప్తి రస్తు!" అంటూ దీవించాడు.

సురేష్ లేచి నిలబడ్డాడు.

అంతా వెళ్ళి పులి చర్మాలపై కూర్చున్నారు.

సాయినాథ్ మళ్ళీ ధ్యానంలోకి వెళ్ళాడు. ఆ తర్వాత కానీ—అతను అన్ని విషయాలు మాట్లాడడు.

సురేష్‌కు సాయినాథ్‌తో పరిచయం, ఆ తర్వాత తన కోరికను వెల్లడించడం, మొదలయిన విషయాలు గుర్తొచ్చాయి.

సురేష్ గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తర్వాత ఉద్యోగం కోసం తిరుగుతున్న రోజుల్లో—స్నేహితులతో కలసి నాగార్జునసాగర్ చూడటానికి వచ్చాడు.

మొదట్నుంచి సురేష్‌కు పరిశోధన అంటే చాలా ఆసక్తి.

ఆ రోజు స్నేహితులంతా కలసి నాగార్జున కొండకు వచ్చారు.

స్నేహితులంతా మ్యూజియం చూస్తూ ఉంటే—అది తర్వాత చూడవచ్చని—అడవిలోకి బయలుదేరాడు.

కొండలమీద మునులు, సిద్ధులు ఉంటారని అతనికి గట్టి నమ్మకం. వాళ్ళ అనుగ్రహం పొంది, తాను గొప్ప

వాడిని కావాలని అతని ఆశ. అందుకే అలా ముళ్ల ల్లోంచి, కంపల్లోంచి, డొంకల్లోంచి గమ్యంలేని ప్రయాణాన్ని కొనసాగించాడు.

అలా చాలాదూరం వెళ్ళాడు.

అతనికి మానవమాత్రులు ఎవ్వరూ కనిపించలేదుగానీ— ఒక పులి గాండ్రింపు కర్ణ కఠోరంగా వినిపించింది.

భయం భయంగా చుట్టూ చూశాడు. ఇక్కడ పులులు కూడా ఉన్నాయా? అని ఆశ్చర్యపోయాడు.

తనకు రెండువందల గజాల దూరంలో ఆరు అడుగుల పొడవు ఉన్న పులి—కళ్ళు మిటకరిస్తూ తనవైపే వస్తోంది.

సురేష్ తన ప్రాణాలు పోయాయని నిర్ణయించుకున్నాడు. చనిపోయే ముందు ఆ పులితో పోరాడి చావాలని నిర్ణయించుకున్నాడు. అంతే! అతనికి ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది.

జేబులో ఉన్న ఒకే ఒక ఆయుధం బటన్ చాక్ తీసి తెరిచి చేతిలో పట్టుకున్నాడు.

పులి పరిగెడుతూ తనవైపు వచ్చేసింది.

సురేష్ అకస్మాత్తుగా సింహనాదం చేశాడు. ఆ నాదానికి పులి తత్తరపాటుపడి, చెంగున ఎగిరి కంగారుగా అతనిమీదికి దూకింది. ఆ దూకుడులో అలర్ట్ నెస్ లేదు. ఆ వేటలో పరిపూర్ణత్వంలేదు. పులి కేవలం యాంత్రికంగా దూకినట్లే వుంది.

ఆ అవకాశాన్ని అతను బాగా ఉపయోగించుకున్నాడు. చటుక్కున కూర్చుని, బాగా వాడిగా ఉన్న బటన్ చాకును పులి కడుపులో దించేశాడు

పులిపంజా దెబ్బ తగలకుండా తప్పించుకోగలిగాడు.

పులి భయంకరంగా గర్జిస్తూ క్రింద పడిపోయింది. మళ్ళీ లేవడానికి ప్రయత్నించింది. పులికి అటువంటి అవకాశం ఇవ్వకుండా—దాని వీపుమీద కూర్చొని—లెక్కలేనన్ని కత్తిపోట్లు వేసి గాయం చేశాడు.

పులి కిక్కురుమనకుండా చచ్చి పడిపోయింది.

బ్రతుకుజీవుడా అనుకుంటూ అక్కడి నుండి దారి మార్చి దక్షిణంవైపు నడక ప్రారంభించాడు.

అలా కొంతదూరం నడిచిన తర్వాత ఓ పెద్ద మర్రి చెట్టు ఎదురైంది. ఆ చెట్టుక్రింద చక్కని నీడ వుంది. చల్లగా హాయిగా ఉంది. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకొని—తిరిగి వెళ్ళిపోవటానికి నిర్ణయించుకున్నాడు.

అలా నడుం వాల్చాడో లేదో—ఎక్కడినుంచో సన్నగా నవ్వు వినిపించింది.

సురేష్ చటుక్కున లేచికూర్చున్నాడు.

మళ్ళీ శ్రద్ధగా విన్నాడు. ఎవరో స్త్రీ సన్నగా నవ్వుతుంది.

అంతా తిరిగి చూశాడు—ఆ స్త్రీ యెక్కడా కనిపించలేదు.

ఈసారి నవ్వు పెద్దగా వినిపించింది.

శబ్దం చెట్టుపై నుండి వస్తోందా?

సురేష్ తలయెత్తి చూశాడు.

ఒక అందమైన అప్సరోశిరోమణి—కాళ్ళు వూపుతూ తనవైపే చూస్తూ నవ్వుతుంది.

ఆమె దుస్తులు ఈ కాలానికి చెందినట్లుగా లేవు.

ఇక్ష్వాకుల కాలానికి చెందినట్లుగా ఉన్నాయి.

మ్యూజియంలో చూసిన 'మైథున' ఫిగర్‌లోని అమ్మాయిలా అందంగా వుంది.

"ఎవరు నువ్వు?" ప్రశ్నించాడు సురేష్.

దాదాపు నాలుగు మీటర్ల ఎత్తునుండి చటుక్కున దూకేసింది ఆ అమ్మాయి.

"నా పేరు మైథున!" అన్నది.

సురేష్ ఆశ్చర్యపోయాడు.

ఇందాక అదే పేరును తను తల్చుకున్నాడు.

"మైథునగారు! మీరు ఇక్కడుండుటకు గతంబేమి? ఈ వేష మేమిటి?" గ్రాంథిక ధోరణిలో అడిగాడు.

"మేముండేది యిక్కడే — కాని సురేష్‌గారు మీరు చాలాదూరం నుండి శ్రమపడి వస్తున్నారు."

సురేష్ విభ్రాంతి చెందాడు.

తన పేరు ఈవిడకెలా తెలుసు?

అదే అడిగాడు.

ఆమె నవ్వింది. ముత్యాలు రాలుతాయా అనిపించింది.

"ఇంకా చెప్పాలా? మీది హైద్రాబాద్, మీరు బి.ఏ., ఉద్యోగం లేదు. అశోక్, వినయ్, కృష్ణ, రాఘవ్‌లు మ్యూజియం చూస్తున్నారు. వాళ్ళు మీ వెంట వచ్చారు! వాళ్ళను వదలి మీరు ఇటు వచ్చారు."

అంతే!

సురేష్ ఆవిడ కాళ్ళమీద సాష్టాంగా పడిపోయాడు.

"అరెరే! ఏమిటిది? లేవండి.... లేవండి...." అంది.

సురేష్ లేచి నిలబడ్డాడు.

"మైథునగారు, నా గురించి మీకిన్ని విషయాలు తెలిసాయంటే- నేనెందుకిలా పిచ్చివాడిలా ఈ రాళ్లల్లో, రప్పల్లో తిరుగుతున్నానో మీకు బాగా తెలిసే ఉండాలి. దయచేసి ఈ దీనుణ్ణి ఏ మంత్రోపాసకుడి దగ్గరికో తీసి

కొత్తే—మీ ఋణం తప్పక తీర్చుకుంటాను!"

"ఋణాలు ఏమీ తీర్చుకోనక్కర్లేదు. మీరు మా గురువుగారికి బాగా నచ్చారు. మీ ధైర్యసాహసాలు ఆయనకు బాగా నచ్చాయి. ఆయన పంపించిన మాయ పులిని మీరు అవలీలగా చంపేయగలిగారు. పదండీ మనం అక్కడే వెళ్దాం!" అంటూ దారితీసింది.

సురేష్ ఆమెను వెంబడించాడు.

ఓ పావు గంటలో వాళ్ళు గుహను చేరుకోగలిగారు. అక్కడ సురేష్‌కు సాయినాథ్ దర్శనమిచ్చాడు.

సా యి నా థ్ ఆరు అడుగుల పొడవు ఉంటాడు. పచ్చని దేహచ్ఛాయ. వయస్సు 40 సంవత్సరాలుంటాయి. జానెడుకన్నా ఎక్కువగా పెరిగిన గడ్డం. తల వెంట్రుకలు కూడ బాగా పెరిగి ఉన్నాయి. అతని ముఖంలో యేదో తేజస్సు. అతని గుహ వెనుక కొన్ని విశ్రాంతి గదు లున్నాయి. అతని శిష్యులు, శిష్యురాళ్ళు ఉత్తర భారత దేశంనుండి కూడ వచ్చిపోతుంటారు. ఆ వచ్చేవారికోసమే ఆ విశ్రాంతి గదులు.

సాయినాథ్, తనతో చిన్నపాటి ఇంటర్వ్యూ లాంటిది తీసుకున్నాడు.

"నాయనా! నువ్వు యే కార్యము కోరి ఇక్కడకు వచ్చావు? విపులంగా చెప్పు! ధైర్యసాహసాలు కలిగిన నీవంటి శిష్యుడిని కలిగి ఉండటం నాకు యెంతో గర్వ కారణం. నీ కోరికకు తగిన విద్యలు నేర్పుతాను!" అన్నాడు.

"నేను బాగా డబ్బు సంపాదించి—చాలా గొప్ప వాడిని కావాలి—ఎంతటి గొప్పవాడిని అంటే ప్రపంచం నా గురించి చెప్పుకోగలిగేంత గొప్పవాడిని కావాలి!

గురువుగారు అదే నా కోరిక. దానికోరకు అవసరమైన తంత్రవిద్యలు నేర్పితే ధన్యుడనౌతాను!" అంటూ రెండు చేతులు జోడించాడు.

సాయినాథ్ ధ్యానంలో నుంచి బయటికి వచ్చి కళ్ళు తెరవగానే—సురేష్ మనస్సులో చూస్తున్న గతం నీడలు కరిగిపోయాయి.

"శిష్యా! దుర్గ నీకు ఇంకా వశం కాలేదు కదూ!"

"గురువుగారు మన్నించాలి! నేనెన్ని ప్రయత్నాలు చేసినా దుర్గ నా వశం కావడంలేదు!" బాధగా అన్నాడు.

"ఆ అమ్మాయిని వివాహం చేసుకోకుండా ఆమె ఇష్టంతో నువ్వు మూడు రాత్రులు అనుభవిస్తేగానీ— నువ్వు గొప్పవాడివి కాలేవు! త్వరగా ఆ అమ్మాయిని నీ దారిలోకి మరల్చుకో!"

సురేష్‌కు ఓ చిన్న అనుమానం ఉదయించింది. అది గురువుగారిని అడిగి తీర్చుకోవాలనుకున్నాడు.

"గురువుగారూ! దుర్గకు మారుగా మరో అమ్మాయితో ఆ ఫలసిద్ధి కలుగదా?"

గురువుగారి కళ్ళు ఎర్రబడ్డాయి.

"లేదు! దివ్యదృష్టితో చూసి-దేవి అనుగ్రహం కోరకు ఆ అమ్మాయి సరిపోతుందనే నిర్ణయించాను. ఆ అమ్మాయి తప్పించి మరో అమ్మాయి అస్సలు పనికిరాదు! కాబట్టి నువ్వు ఆ అమ్మాయిని నీ దారిలోకి తెచ్చుకో!"

"గురుదేవా! లౌకిక మార్గాలనేకం నేను చేపట్టి విఫలుణ్నయ్యాను. వశీకరణ మంత్రం యేదైనా ఉపదేశించండి. దానితో తప్పకుండా ఆమె లొంగుతుంది.

మాంత్రికుడు సాయినాథ్ కాస్సేపు యోచించి—

అతనికి ఒక వశీకరణ మంత్రం ఉపదేశించాడు.

సురేష్ "మహా భాగ్యం" అని శిరస్సువంచి నమస్కరించాడు.

ఆ రోజు సాయంత్రమే హైద్రాబాదుకు తిరుగు ప్రయాణమయ్యారు.

10

మహా మాంత్రికుడు సాయినాథ్ ఉపదేశించిన వశీకరణ మంత్రాన్ని అమలు పరిచాడు సురేష్. మరుసటి రోజునుండి దుర్గ అతనికి వశం కావాలి. కానీ—దుర్గమీద ఆ మంత్రం విఫలమైంది.

సురేష్ మాత్రం నిష్ఫలం అయినందుకు నిర్ఘాంత పోయాడు.

కారణం యేమిటో అంతు ట్టలేదు అతనికి. అప్పటి వరకు నేర్చుకున్న విద్యలతో వశపరుచుకున్న కర్ణ పిశాచిని అడిగాడు.

"ఆమె దైవభక్తురాలు. ఆమె చుట్టూ ఒక పవిత్రమైన శక్తివంతమైన వలయం ఉన్నది. ఈ క్షుద్రశక్తులేవి ఆమె దగ్గరకి వెళ్ళలేవు. వాటికా శక్తిలేదు. అందుకే ఆమెమీద యెటువంటి విద్యలూ పనిచేయవు. వశీకరణ విద్య నిష్ఫలం అవడానికి అదే కారణం!" అని చెప్పి వెళ్ళిపోయింది కర్ణపిశాచి.

సురేష్‌కు ఏం చేయాలో అర్థంకాక తెల్ల మొహం వేసి అలా కూర్చుండి పోయాడు.

11

రాత్రి తొమ్మిది గంటలు.

క్రింది గదిలో గందరగోళంగా ఉంది. సురేష్ స్నేహితులు త్రాగి తందనా లాడుతున్నారు.

పైన సురేష్ ఒక్కడే విదేశీ మద్యం సేవిస్తున్నాడు. అతను హద్దును మించి త్రాగి పూర్తి ఔట్ అయ్యే స్థితిలో వున్నాడు. అంత త్రాగినా అతనికి విచక్షణా జ్ఞానం నశించలేదు. చాలా చురుగ్గా ఆలోచించగలుగుతున్నాడు. కాకపోతే—అతని శరీరం అతని స్వాధీనంలో లేదు.

మరో పెగ్గు వేసుకున్నాడు.

అతనికి దుర్గ గుర్తొచ్చింది.

దుర్గ పక్క గదిలోనే ఉంది. బహుశా చదువుకుంటూ ఉండి ఉంటుంది.

సురేష్ లేచి నిలబడ్డాడు.

చేతిలో సీసా వుంది.

అతను నడక ప్రారంభించాడు. కాళ్ళు స్వాధీనంలో లేవు—నడక తడబడుతోంది. నాలుగు దారులు నడుస్తున్నాడు. తను నాలుగు దారులు నడుస్తున్నానని, తన కాళ్ళు స్వాధీనంలో లేవు అని అతనికి స్పష్టంగా తెలుస్తోంది. అతను యింకా త్రాగుతున్నాడు. తను కోరుకున్నంత నిషా ఈ మద్యం ఇవ్వడంలేదని అతనికి కసిగా ఉంది. విదేశీ మద్యం అతనికి నచ్చడంలేదు.

ప్రక్క గదిలోకి దారితీశాడు. తలుపు గడియ వేసి వుంది.

కాలింగ్ బెల్ నొక్కాడు.

క్షణంలో తలుపులు తెరుచుకున్నాయి.

ఆమె యేదో పుస్తకం చదువుతూ కూర్చున్నట్లుంది. అందుకే అంత త్వరగా తలుపులు తెరుచుకున్నాయి.

సురేష్ అవతారం చూసి దుర్గ నిట్టూర్చింది. "లోపలికి రా అంకుల్!" అంది అయిష్టంగానే.

కళ్ళు చతురస్రాకారంగా తిరుగుతూ వుండగా— నాలుగు దారులు నడుస్తూ—బెడ్ మీద వాళ్ళి పడి పోయాడు.

దుర్గ సాయంతో మళ్ళీ లేచి కూర్చున్నాడు.

"ఏమిటి అంకుల్! చాలా త్రాగేసావ్! నీ ఆరోగ్యం యేం కావాలి?"

"నా ఆరోగ్యానికేం కాదు. పాపి చిరాయువు అన్నారు. నేను పాపిష్టివాడిని కదా! నేను చాలా కాలం బ్రతుకుతాను. ఈ విషయంలో నువ్వేమీ బెంగ పడక్కర్లేదు!" తడబడుతూ మాట్లాడుతున్నాడు. మాట స్పష్టంగా రావడంలేదు.

"ఈ మాటలన్నీ శుద్ధ వేస్టు. నువ్వు త్రాగడం మానెయ్యాలి. ఇలా త్రాగి నా గదిలోకి రావడం కూడా నువ్వు మానెయ్యాలి" సీరియస్‌గా అన్నది దుర్గ.

"చూడు దుర్గా! నేను త్రాగడం, నీ గదిలోకి రావడం ఈ రెండింటి వెనుక చాలా బలవత్తరమయిన కారణాలున్నాయి!"

"బలవత్తరమయిన కారణాలా? ఏమిటవి?"

"నీకు చెప్పాలా?"

"ఔను చెప్పాలి!"

"చెప్పకపోతే—"

"బలవత్తరమైన కారణాలు అన్నారు కనక—వాటిని తెలుసుకుంటే—మనిద్దరికీ మంచిది కదా! నా గదిలోకి రావడానికి గల బలవత్తమైన కారణమేమిటో నాకు తెలియడం చాలా అవసరం!"

"నీకు కారణాలు తప్పకుండా చెప్తాను!.... చెప్పే

ముందు....” కాసేపాగాడు.

“ఇపుడు....ఇపుడు నేను నీ గదిలో నాట్యం చేస్తాను, నువ్వు అభ్యంతరం పెట్టకూడదు!”

“నాట్యమా!” దుర్గ ఆశ్చర్యంగా చూసింది.

“యస్! నాట్యమే! నీకేమైనా అభ్యంతరమా?”

“నువ్వు నాట్యం కూడా చెయ్యగలవా?” నమ్మలేనట్టు చూసింది దుర్గ.

“నాకు కూచిపూడి, భరతనాట్యం, మణిపురి, ఒడిస్సీ బాగా తెలుసు. అవసరార్థం నేర్చుకున్నాను.”

“అవసరమా!”

“యస్!”

“నీకు నాట్యంతో ఏమవసరం! కొంపదీసి సినిమాల్లో చేరాలనే అభిలాష కలిగిందా?”

“నో....నో....నో....అలాంటి ఆశలు అభిలాషలు ఏమీ లేవు. నేను ఈ గదిలో నాట్యం చెయ్యొచ్చా, లేదా చెప్పు?”

“చెయ్యండి. నాట్యం చేస్తానంటే ఎవరైనా వద్దంటారా? అయినా ఈ స్థితిలో మీరు నాట్యం చెయ్యలేరనుకుంటాను.”

“నేను ఒకసారి నాట్యం చెయ్యడం మొదలుపెట్టానంటే—నా స్థితి బాగుపడుతుంది. నాట్యం పూర్తి అయిన తర్వాత—నువ్వు నా గదిలోకి రావాలి!”

“గదిలోకా? అక్కడికెందుకు?”

“నిన్ను నగ్నంగా చూడటానికి!”

“ఏమిటా పాడు మాటలు, నీకు నిషా తలకెక్కినట్టుంది!”

“నిజం చెప్పాలంటే—నేను ‘వీరేంద్రుడి’ని కావా

లనుకుంటున్నాను" అతని కళ్ళు మెరిశాయి.

"వీరేంద్రుడివి కావాలనుకుంటున్నావా? ఏమిటో నీ మాటలు బొత్తిగా అర్థం కావడంలేదు, బాగానే ఎక్కినట్టుంది నీకు!"

సురేష్‌కు రవ్వంత కోపం వచ్చింది.

"నీకు అర్థం కాలేదా? అర్థమౌతుందనుకొని చెప్పాను. స్పష్టంగా చెప్పాలంటే — నాట్యం పూర్తి అయిన తర్వాత నీతో రతికేళి జరపాలి!" స్పష్టంగా అన్నాడు.

దుర్గ వినలేనట్టు చెవులు మూసుకుంది.

అతని వింత ప్రవర్తనకి విసుపోయింది.

"నా విల్లింగ్ లేకుండా....అటువంటి నీచానికి ఒడిగడితే—నువ్వు నరకానికి వెళతావు—నువ్వు అనుకున్నది ఏదీ కాదూ—దయచేసి వెళ్ళిపో!"

"ఆల్‌రైట్! నీ విల్లింగ్ లేకుండా ఏ పనీ చెయ్యను. విల్లింగ్ ఉన్న స్త్రీలు క్రిందిగదిలో చాలామంది ఉన్నారు. నేను అక్కడికే వెళ్తాను. వెళ్ళేముందు నేను ఎందుకిలా ప్రవర్తించానో కారణం చెప్పి వెళతాను-?"

శ్లో॥ "మద్యం మాంసం తధా మత్స్యం
ముద్రా మైధున మేవచ సుకార
పంచకం చైవ దేవతా ప్రీతి కారకం!" అంటూ గది తలుపు తెరచుకుని బయటికి వెళ్ళాడు.

ఆమె నోరు తెరిచి ఆశ్చర్యంగా అతనివైపే చూస్తూ నిలబడింది.

12

ఉదయం ఆరు గంటలు.

దుర్గ స్నానాదులు ముగించుకుని పూజ చేసుకుంటుంది.

సురేష్ ఆమె రాక కొరకు హాల్లో పేపరు చూస్తూ

కూర్చున్నాడు.

దాదాపు పావు గంట తర్వాత—

దుర్గ పూజ ముగించుకొని—హాల్లోకి వచ్చింది.

"దుర్గా! రా!" అంటూ ఆప్యాయంగా పిలిచాడు సురేష్.

దుర్గ వచ్చి సోఫాలో కూర్చుంది.

"నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి!"

సీరియస్ గా కనిపించాడు. నిజంగానే ఇదేదో ముఖ్య విషయం అయి ఉంటుందనుకుంది.

"మాట్లాడు అంకుల్! నేను ఫ్రీగా ఉన్నాను!" అంది.

"నీ ఫ్యూచర్ ప్లాన్స్ యేమైనా ఉన్నాయా?"

శ్రోతగా మాట్లాడుతున్నట్లనిపించింది.

ఆమె క్షణంసేపు ఆలోచించి-"ఉన్నాయి!" అన్నది.

"ఏమిటవి?" సీరియస్ గా అడిగాడు.

"త్వరగా పెళ్ళిచేసుకోవడం! ఓ ఇద్దరు పిల్లలకు తల్లి కావడం! ఇవి నా ఫ్యూచర్ ప్లానులు!"

"ఓస్ అంతేనా.... నేనూ అదే విషయం మాట్లాడా అనుకుంటున్నాను" అని కాస్సేపాగాడు.

"యాదగిరి గురించి నీ అభిప్రాయమేమిటి?"

"వెరీ నైస్ పర్సన్!"

"అతనిదీ మన కులమే!"

"కావచ్చు...."

"అతను నీ భర్త కావడం నీ కిష్టమేనా?"

దుర్గ తలెత్తి సురేష్ ముఖంలోకి సూటిగా చూసింది.

ఆమె ముఖంలో యే భావమూ లేదు.

తల వంచుకొని—రెండు నిమిషాలు ఆలోచించి—అ

తర్వాత "నీ ఇష్టం అంకుల్!" అన్నది.

"అలా కాదు! నీ ఇష్టా ఇష్టాల విషయం కావాలి!"

"నా కిష్టమే కానీ—నా కొరకు అతన్నే యెందుకు ఎంచారో తెలుసుకోవాలనుకుంటున్నాను!"

"యాదగిరి మొదట్నుంచి నాకు బాగా తెలుసు. మంచి మనసున్నవాడు, ఎటువంటి చెడు అలవాట్లు లేవు. మనింట్లో మనిషిగా మనవాడుగా నమ్మకంగా ఉంటాడు. అందుకే ఈ నిర్ణయానికి వచ్చాను!"

దుర్గ మౌనంగా విని ఏమీ వ్యాఖ్యానించలేదు.

అప్పుడే యాదగిరి వచ్చాడు.

"రా! రావోయ్ కూర్చో!" అంటూ ఆహ్వానించాడు.

అతనొచ్చి కూర్చున్నాడు.

క్రితం రోజే—అన్ని విషయాలు ఇద్దరు మాట్లాడుకున్నారు.

దుర్గను చేసుకోవడానికి యాదగిరి తన సంసిద్ధతను తెలియజేసాడు.

దుర్గ అతన్ని ఈ వేళ క్రొత్త కోణంలోనుంచి పరిశీలించి చూసింది.

తన భర్త హోదాలో యెలా ఉంటాడని చూసింది.

అతను ఆమెకు నచ్చాడు.

యాదగిరి అయిదు అడుగుల యెనిమిది అంగుళాల పొడవు. చామనఛాయ, ఎత్తుకు తగిన లావుతో—నీట్‌గా డ్రస్ చేసుకొని ఉన్నాడు.

డబ్బు గురించి తనకు యెలాంటి బాధలేదు. దాదాపు పాతిక లక్షల ఆస్తి సంపాదించారు నాన్నగారు. అది వివిధ రూపాల్లో వుంది.

దాన్ని సంరక్షించడమేకాదు — పెంచేటటువంటి

శక్తి సామర్థ్యాలు యాదగిరికి ఉన్నాయి. అంతకన్నా తనకు కావల్సినదేమీ లేదు.

బ్రాహ్మణుల్ని పిలిచి ముహూర్తాలు నిర్ణయించు కున్నారు. పెళ్ళికొడుకు తరఫుగానీ, పెళ్ళికూతురు తరఫు గానీ— పెద్దలు యెవ్వరూ లేరు. అంతా మిత్రబృందమే. వారం రోజుల్లో పెళ్ళి వైభవంగా జరిపించాడు సురేష్.

పెళ్ళి తర్వాత జరిగే శుభకార్యం—

శోభనం—....

ఆ రోజే నూతన దంపతులకు శోభనం.

జీవితంలో అత్యంతి మధురమైన ఘట్టాల్లో శోభనం ఒకటి. ఇది ఎందరికో ఆనందప్రదాయమైతే—కొందరికి విషాదాన్నికూడా కలిగిస్తుంది. దానికి కారణాలు అనేకం.

కొందరికి జెనిటికల్ డిఫెక్ట్స్ ఉంటాయి. ఈ జెనిటి కల్ డిఫెక్ట్స్ స్త్రీలకు ఉండొచ్చు — పురుషులకు ఉండొచ్చు. డిఫెక్ట్స్ ఎవరికున్నా ఆ రాత్రి కాళరాత్రే అవుతుంది.

మరి కొందరికి సైకాలాజికల్ డిఫెక్ట్స్ ఉంటాయి. ఈ డిఫెక్ట్స్ స్త్రీకున్నా, పురుషుడికున్నా ఆ నూతన దంపతులు ఆశాభంగాన్ని యెదుర్కోక తప్పదు. తను స్త్రీని సంతృప్తిపరచలేనేమో నన్న అనుమానముంటే చాలు—అతను ఆ రాత్రి ఫెయిల్ అయ్యే అవకాశ ముంది. కాకపోతే మరునటి రోజు ప్రయత్నంద్వారా అతను సక్సెస్ కావచ్చు. స్త్రీలలో కొందరికి జడత్వం (ఫ్రిజిడిటి) ఉంటుంది. వాళ్ళు సెక్సువల్ గా యెంత మాత్రం స్పందించరు.

దుర్గలో శారీరకంగా, మానసికంగా ఏ లోపంలేదు.

ఆమె పరిపూర్ణ స్త్రీ.

యాదగిరిలోనే యేదో లోపం ఉన్నట్లుంది, అతను ఎంత ప్రయత్నించినా ఆ గోడా సక్సెస్ కాలేకపోయాడు.

దుర్గ ముందు సిగ్గుతో చచ్చిపోయాడు. ఆత్మహత్య చేసుకోవాలని మొదటిసారిగా అనిపించింది. అతను తల దించుకున్నాడు.

ఆమె ఏమీ అనలేకపోతోంది.

ఆమె తన ప్రయత్న లోపమేమీ లేకుండా అతనికి పూర్తిగా సహకరిస్తోంది.

అయినా యేమీ ప్రయోజనం కలుగలేదు.

పాపం ఆ దంపతులు తెల్లవార్లు నిద్రలేకుండా గడిపారు.

భళ్ళున తెల్లవారింది.

దుర్గ పూజ ముగించుకొని—గదిలోకి వచ్చింది.

యాదగిరి తల పట్టుకొని కూర్చున్నాడు.

ఆమె దగ్గర కెళ్ళి కూర్చుంది.

యాదగిరికి బెరుగ్గా, భయంగా ఉంది.

దుర్గ సన్నగా గొంతు సవరించుకొని—"ఏమండీ...." అంది.

యాదగిరి ఉలిక్కిపడి—తల తిప్పి చూసాడు.

"ఏమిటి?"

"డాక్టర్ దగ్గరికి కెళ్దామా!"

"వూఁ వెళ్దాం! నేనూ అదే ఆలోచిస్తున్నాను!"

ఆ రోజే వారు డాక్టర్ని సంప్రదించారు.

డాక్టరుగారు, అన్ని పరీక్షలు చేసి — "చూడండి యాదగిరిగారు, మీకు శారీరకంగా ఎటువంటి లోపమూ కనిపించడంలేదు. సెక్సుకు కేంద్రం మనస్సు—మనస్సు

మీద మీరు కంట్రోల్ ఉంచుకోవాలి. మానసికమైన ఇబ్బంది ఉంటే, దాన్ని మీరు తొలగించుకుంటే-మీరు తేలికగా సెక్సులో పాల్గొనవచ్చు!" అన్నాడు.

"డాక్టరుగారు! నేను మానసికంగా యెటువంటి బాధను అనుభవించడంలేదు. మరి ఎందుకు నాకీ బాధ!"

"మీరు ఇంతకుముందు యెప్పుడైన — సెక్సులో పాల్గొన్నారా!"

"నో! లేదు, నాకా అవకాశం చిక్కలేదు!"

డాక్టర్ గారు అతన్ని మరికొన్ని ప్రశ్నలు వేసి—ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చి—"ఈ మందులు వాడండి.... ఈ రాత్రికి తప్పకుండా ఫలితం కనిపిస్తుంది!" అన్నాడు.

నూతన దంపతులిద్దరూ—ప్రిస్క్రిప్షన్ తీసుకొని వెళ్ళిపోయారు.

ఆ రోజు సాయంత్రమే అర్జంటు పనిచెప్పి యాదగిరిని బొంబే పంపించాడు సురేష్.

13

రాత్రి పది గంటలు.

దుర్గ 'దాంపత్యదీపం' అనే పుస్తకం చదువుతూ కూర్చుంది.

ఆమెకు తమ దాంపత్యం గురించి బెంగపట్టుకొంది.

కాలింగ్ బెల్ మ్రోగింది.

ఆమె పుస్తకం మూసేసి—ఒక్క అడుగులో తలుపు దగ్గరికెళ్ళింది. తన భర్త వచ్చాడనే వూహాలో ఉంది.

తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా సురేష్, అతని చేతిలో విదేశీ మద్యం బాటిల్ ఉంది.

ఆమె తలుపు దగ్గరే నిల్చొని "ఏంటి అంకుల్, ఇలా

వచ్చావేం?" అని అడిగింది.

సురేష్ తిన్నగా నిలబడలేకపోతున్నాడు.

వూగుతున్నాడు.

"దారికి అడ్డం నిలబడ్డావు! లోనికి రానివ్వవా?" ఇంటాక్సికేటడ్ కండిషన్‌లో ఉండటంవల్ల మాట తడబడుతోంది.

"లోనికెందుకు, పద నీ బెడ్‌రూంలో వదిలేసి వస్తాను!" అన్నది.

సురేష్ చేయి అందించాడు.

అతని చేతిని తన భుజంమీద వేసుకొని—పడకగదిలోకి తీసుకు వెళ్ళింది.

తన పడక గదిలోకి వెళ్ళిన తర్వాత—సురేష్ వెనక్కు తిరిగి తలుపులు మూసి బోల్టు వేసేసాడు.

"అంకుల్, ఏమిటిది? తలుపులు తెరువు!" గట్టిగా అరిచింది.

"అరె, ఎందుకలా భయపడ్తావ్! నువ్విలా రా!" అంటూ బెడ్ దగ్గరికి తీసికెళ్ళాడు.

దుర్గ భయపడుతూనే బెడ్ దగ్గరికి వొచ్చింది.

"నిన్నేం చేయను. రాత్రి యేం జరిగిందో, నాకు వూసగుచ్చినట్లు చెప్పాలి!"

ఆమెకు కోపం వచ్చింది.

"ఏం జరుగుతుంది, అందరి పడకగదుల్లో ఏం జరుగుతుందో—అదే జరుగుతుంది. అది అడగవలసిన విషయమేనా?" చీదరించుకుంది.

"నో....నో....నో! అందరి పడక గదుల్లో జరిగినట్లు జరిగితే—నిన్ను ఇలా అడగవల్సిన అవసరం ఉండదు. మీ గదిలో కొద్దిగా నూతనత్వం ఉంది. అదే....అదే

నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. కమాన్ చెప్పు!"

"నేను ఛస్తే చెప్పను!" అంటూ లేచిపోబోయింది.

సురేష్ నవ్వాడు—

"చూడు దుర్గా! నువ్వు చెప్పక్కర్లేదు. ఏం జరిగిందో నేను చెప్తాను. నువ్వు విను....విని, నిజమో కాదో చెప్పు!"

దుర్గ తల వొంచుకుంది.

అతను జరిగింది జరిగినట్లుగా చెప్పసాగాడు.

దుర్గ నిర్ఘాంతపోయి చూసింది.

"ఛీ! దుర్మార్గుడా! అలా చూడటానికి నీకు సిగ్గు వేయలేదు. నువ్వు మనిషివి కాదూ...." కోపంతో వూగిపోయింది.

"దుర్గా! నీకు ఇంకొక విషయం చెప్పనా! అతను నిన్ను ఈ జన్మలో సుఖపెట్టలేడు. అతను మగవాడు కాడు...." వికటట్టహాసం చేసాడు.

దుర్గ అవమాన భారంతో యేడుస్తూ కూర్చుంది.

"అంచేత నీకు .... మగదిక్కుని నేనే! రా!!" అంటూ దుర్గను మంచంమీదికి లాగాడు.

"ఛీ! దుర్మార్గుడా వదిలెయ్!" అంటూ గింజుకుంది.

సురేష్ ఆమె జాకెట్టు చింపెయ్యడానికి ప్రయత్నించాడు. కానీ లాభంలేకపోయింది.

ఆమె మీదపడి మానభంగం చేయడానికి ప్రయిత్నించాడు. కానీ అతనా పని చేయలేకపోయాడు.

ఆమె తప్పించుకొని—ఆ గదిలోంచి బయటపడి బయట బోల్టు వేసింది.

ఆ రాత్రి అతను మళ్ళీ తన గదిలోనుంచి బయటికి వెళ్ళలేకపోయాడు.

14

ఉదయం తొమ్మిది గంటలకు బొంబేనుండి ఫ్లైట్‌లో ఇంటికొచ్చాడు యాదగిరి.

స్నానాదులు ముగించుకొని — దుర్గ పడకగదిలోకి వచ్చాడు—

యాదగిరిని చూడగానే ఆమెకు దుఃఖం ఆగలేదు.

ఆగి....ఆగి....అగ్నిపర్వతం బ్రద్దలై లావా బయటికి చిమ్మినట్లు ఆమె అతనిమీద పడి భోరున యేడ్చేసింది.

యాదగిరి ఆమెని పొదివి పట్టుకున్నాడు.

జరిగిందేమిటో తెలియక కంగారు, భయం అతన్నావహించాయి.

"దుర్గా! ఏమైంది....ఎందుకేడుస్తున్నావ్!"

అదే కంగారుతో అడిగాడు.

ఆమె దుఃఖం మరింత యెక్కువై గంగాఝరిలా ప్రవహిస్తోంది.

ఆమెను కాస్సేపు అలా యేడ్వనిచ్చాడు.

దుఃఖం పూర్తి అయిన తర్వాత నిమితంగా కూర్చుంది. ఆమె కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రగా వున్నాయి.

యాదగిరి మళ్ళీ అడిగాడు—"ఎందుకేడుస్తున్నావు!"

దానికి సమాధానంగా — "యేమండి, మనం ఈ ఇంట్లోంచి వెళ్ళిపోదామండీ!" అన్నది.

"ఎందుకేడుస్తున్నావు అని అడిగితే ఇంట్లోంచి వెళ్ళిపోదామంటావేమిటి? అసలు ఏం జరిగిందో నాకు చెప్పు!" అని కేకవేసి అడిగాడు.

"అంకుల్ రాత్రి....నన్ను బలాత్కారం చేయబోయాడు. ఎలాగో తప్పించుకొని బయటపడ్డాను. ఈ ఇంట్లో వుంటే- నేను అతని పాశవిక ప్రవృత్తికి బలికాక

తప్పదు ...మనం ఇక్కడ్నుంచి వెంటనే వెళ్ళిపోదాం!" అంది.

యాదగిరి కోపోద్రిక్తుడయ్యాడు.

"ఇంత మదాంధుడై ఎందుకు ప్రవర్తిస్తున్నాడో నా కర్థం కాలేదు—మేనకోడలు, పైగా స్నేహితుని భార్య అనే ఇంగితజ్ఞానం కూడా లేదా, అతనికి! ఇటువంటి వత్సితుడి ఇంట్లో ఉండటంకూడ మంచిదికాదు, పద వెళ్లాం!"

దుర్గ తన సామానంతా సర్దుకుంది.

సురేష్‌వచ్చి రాత్రి యేదో త్రాగిన మైకంలో తాను అలా చేశానని క్షమించమని కోరాడు.

వాళ్ళు ససేమిరా ఆ ఇంట్లో ఉండటానికి ఒప్పుకో లేదు.

"ఆల్ రైట్, మీకు ఇంట్లో ఉండటం అంత కష్టంగా ఉంటే వెళ్ళిపోండి, కానీ—ఈ సురేష్‌ని మరవకండి!" అన్నాడు బాధగా.

వారు మారు మాట్లాడకుండా—తట్టబుట్ట సర్దుకొని యాదగిరి స్వంత ఇంటికి వెళ్ళిపోయారు.

మూడు గదుల చిన్న యిల్లు అది.

అచ్చం బ్రహ్మచారి ఇల్లులాగే వుంది. అంతా దుమ్ముగా ఉంది. ఇంట్లో రెండు మామూలు ఫోల్డు మంచాలు, కొన్ని స్టీలు కంచాలు, కిరసనాయిలు స్టౌ, గోడలకు ప్రకృతి చిత్రాల పోస్టర్లు అందంగానే ఉన్నాయి.

సూట్ కేసులు ప్రక్కన పెట్టి—పునరుద్ధరణ కార్య క్రమాన్ని చేపట్టారిద్దరూ.

బండలు కడగాల్సి వచ్చింది. ఇంట్లో ట్యాప్ లేదు. వందగజాల దూరంలో గవర్నమెంటువారి బోరింగ్

వుంది. నీళ్ళు అక్కడినుండి తెచ్చుకోవాలి.

ఇద్దరూ కలిసి బోరింగు నుంచి నీళ్ళు మోసారు.

దుర్గ ఇల్లంతా బాగా కడిగి—ఇంటిముందు నీళ్ళు చల్లి ముగ్గులు వేసింది.

మొత్తానికి ఇల్లు నీట్ గా తయారైంది.

యాదగిరి బజారుకు వెళ్ళి — బియ్యం, నూనె, కూర గాయలువంటి పెద్ద లిస్టు ఒకటి రాసుకొని వెళ్ళి రిక్షాలో అన్ని తెచ్చిపడేశాడు.

దుర్గకు వంటలో సాయం చేశాడు యాదగిరి.

మొత్తానికి ఇద్దరూ కలిసి - చక్కని భోజనం సిద్ధం చేసుకున్నారు.

అందరు నూతన దంపతుల్లాగే వాళ్ళు సూర్యాస్తమయం ఎప్పుడౌతుందా అని యెదురు చూడసాగారు.

వాళ్ళు యెదురు చూసిన సూర్యాస్తమయమైంది.

దురదృష్టవశాత్తూ - ఆ దంపతులకు మళ్ళీ ఆ రాత్రి కాళరాత్రే అయింది.

యాదగిరి యెందుకో - తన కార్యక్రమంలో విజయం సాధించలేకపోతున్నాడు.

"ఏమండీ, మీరు యేమీ అనుకోనంటే - ఓ మాట అడుగుతాను!" అంది అతని ముఖంలోకి చూస్తూ.

"అడుగు!" అన్నాడు నిర్లిప్తంగా.

"వైద్యపరంగా ప్రయత్నించాము, యేమీ ఫలితం కనిపించలేదు. తీర్థయాత్రలకు వెళ్ళి - పుణ్యక్షేత్రాలను, సాధువులను దర్శించుకుందామండీ, ఏమైనా ఫలితం కనిపించవచ్చు!" అన్నది.

దుర్గ చెప్పిన సూచన అతనికి నచ్చింది.

అతను తన సమ్మతిని ఆమెకు తెలిపాడు.

మర్నాడు - దుర్గ బ్యాంకుకు వెళ్ళి పాతికవేలు డ్రా చేసింది. కొంత క్యాష్, మిగతాది ట్రావెలర్స్ చెక్ రూపంలో. ఆ రోజే వారి ప్రయాణం మొదలైంది.

ఋషికేశ్ సమీపంలో భవతారిణి అనే సన్యాసిని కలుసుకున్నారు. ఆమె ధ్యానంలో నిమగ్నమైంది. కషాయాంబరధారిణి. నలభై యేళ్ళుంటాయి. ముఖంలో బ్రహ్మతేజస్సు.

దుర్గ, యాదగిరి వెళ్ళి ఆమె సమీపంలో కూర్చు న్నారు.

కాసేపటి తర్వాత భవతారిణి కళ్ళు తెరచి - ప్రస న్నంగా వాళ్ళవైపు చూసింది.

ఆ నవ దంపతులిద్దరూ ఆమె కాళ్ళమైబడి సాష్టాంగ నమస్కారం చేశారు.

ఆమె "సుపుత్ర ప్రాప్తిగ స్తు!" అని దీవించింది.

వాళ్ళిద్దరూ ముఖముఖాలు చూసుకున్నారు.

కాస్సేపు నిశ్శబ్దం.

భవతారిణి యోగశక్తిచేత వాళ్ళచ్చటికి రావడానికి గతమేమిటో తెలుసుకోగలిగింది. అంతేకాదు - వాళ్ళిద్దరి వృత్తాంతమంతా ఆమెకు తెలిసిపోయింది.

"యాదగిరిజీ! మీరు దేని గురించో తీవ్రంగా బాధ పడుతున్నారు? ఏమిటి మీ బాధ!" స్వచ్ఛమైన హిందీ భాషలో అడిగింది.

యాదగిరి చెప్పదామని నోరు విప్పాడు-కానీ - యెలా చెప్పాలో తెలియక-తికమక పడిపోయాడు. తన పేరు అడగకుండా ఉచ్చరించిన ఆమె శక్తిని చూసి అబ్బుర పడ్డారు ఇద్దరూ.

"దాంపత్య సంబంధమైన బాధను అనుభవిస్తున్నావు.

ఇది తాత్కాలికమే! సాయినాథ్, సురేష్‌లు కలసి నీ మీద ఒక పిశాచాన్ని ప్రయోగించారు, తాంత్రిక శక్తితో”!

వాళ్ళ ఆశ్చర్యానికి అంతులేదు భవతారిణి యిన్ని వాస్తవాలు చెబుతున్నందుకు. సురేష్ యెంత క్రూరుడో తెలిసి అసహ్యించుకున్నారిద్దరూ.

“మాతా, భవతారిణీ! మీరు చెప్పిందంతా అక్షరాల నిజం. ఈ కష్టంనుండి మీరే మమ్మల్ని గట్టెక్కించాలి!” అన్నారిద్దరూ ముక్త కంఠంతో.

భవతారిణి నవ్వింది.

“ఈ విభూతి రాసుకొని - మంత్రజలం సేవించండి- నిన్ను పీడిస్తున్న పిశాచం పారిపోతుంది. మీ జీవనం సుఖమయమౌతుంది!” అని విభూతి, మంత్రజలం వారికి ప్రసాదించింది.

“మహా ప్రసాదం!” అంటూ వారు దాన్ని స్వీకరించారు.

“మాతా! మీరు క్షమిస్తే, ఒక మాట అడగాలని ఉంది. నన్ను నానా బాధలు పెట్టిన మా అంకుల్ సురేష్‌కు బాగా బుద్ధి చెప్పాలని వుంది. మార్గం, దయ చేయి మాతా!” అని వేడుకొన్నది.

భవతారిణి నర్మగర్భంగా నవ్వి—“నీ కోరిక తప్పక నెరవేరుతుంది!” అభయమిచ్చింది.

“మరి! ఆ తాంత్రికుడు సాయినాథ్ ....” అర్థోక్తిలో ఆగిపోయాడు యాదగిరి.

“ఆ కార్యం నీవే నెరవేర్చాలని భగవదేచ్ఛ! అందుకు సహాయకంగా ఈ మాల ధరించు-ఇది నీకు సర్వవేళల రక్షగా ఉంటుంది!” అని ఓ రుద్రాక్షమాల తన మెడ

లోంచి తీసి అతనికి ఇచ్చింది భవతారిణి.

మహా ప్రసాదంగా స్వీకరించాడతను. మెడలో ధరించాడు దాన్ని.

తీర్థయాత్రలు ముగించుకొని తిరిగి హైద్రాబాదు చేరుకున్నారిద్దరూ.

15

ప్రక్కనే ఉన్న పబ్లిక్ టెలిఫోన్ బూత్‌లోకి దూరింది దుర్గ.

సురేష్‌కు రింగ్ చేసింది.

అవతల రిసీవర్ ఎత్తారు.

"హలో, సురేష్ స్పీకింగ్" అన్నాడు.

"గుడ్ మార్నింగ్! నేను దుర్గను అంకుల్!"

"వెరీ గుడ్ మార్నింగ్, తీర్థయాత్రలకు వెళ్ళారని విన్నాను. ఎప్పుడొచ్చారు!"

"రెండు రోజుల క్రితమే వచ్చాము. నీకు ఫోన్ చేయడానికి వీల్లేకపోయింది!"

"ఔనూ, చెప్పాచేయకుండా వెళ్ళి వచ్చారేమిటి?"

"అనుకోకుండా ఫిక్స్ అయింది ప్రోగ్రాం!"

"కొత్తగా పెళ్ళయిన జంట, హనీమూన్‌కు వెళ్ళడం విన్నాంగానీ-తీర్థయాత్రలకు వెళ్ళడం ఏమిటి?"

ఆమె నవ్వి-"ఇదో వెరైటీ, భక్తి, రక్తి అన్నమాట!" అన్నది.

"భక్తి లభించిందేమో కానీ-నీకు రక్తి లభించడం దుస్సాధ్యం."

"ఎందుకు సాధ్యంకాదు. నీలాంటి వారు యెవరో దొరక్కపోతారా!" అంది కవ్వింపుగా.

ఎదురు చూడని ఆ సమాధానానికి, సురేష్ ఖంగు

తిన్నాడు. ఏమీ అనలేక వూరుకున్నాడు.

"మా వారు లేరు-ఇవేళ రాత్రికి వస్తావా అంకుల్!" అన్నది.

సురేష్ నిర్ఘాంతపోయాడు - ఈ మాటలు అంటున్నది దుర్గేనా? చాలా మారిపోయింది. తను మాత్రం యేం చేస్తుంది. భర్త నపుంసకుడు కదా!

"నువ్వు పిలవడమూ నేను రాకపోవడమునా! తప్పకుండా వస్తాను-ఎపుడు రమ్మంటావ్?"

"సైనో క్లాక్! ఎదురుచూస్తుంటాను, బై..." అని ఫోన్ పెట్టేసింది.

సరిగ్గా తొమ్మిది గంటలకు సురేష్ వచ్చాడు.

దుర్గ లోనికి ఆహ్వానించింది.

పాత యిల్లే అయినా—చాలా నీట్ గా సర్ది ఉంది.

గదిలో ఒకవైపు టేబుల్. దానిమీద అందమైన టేబుల్ క్లాత్, విదేశీ మద్యము సీసాలు రెండు గ్లాసులు, మాంసము, జీడిపప్పు ఐస్ క్యూబ్స్.

అక్కడి హంగామా అంతా చూసి సురేష్ చాలా సంతోషపడ్డాడు.

"ఏమిటీ, ఈ యేర్పాట్లన్నీ నాకేనా!" అనుమానంగా అడిగాడు.

"నీకు కాకపోతే నాకా!"

"నువ్వు కూడా తీసుకో! అందులో తప్పేముంది?"

దుర్గ తియ్యగా నవ్వుతూ—బాటిల్ ఓపెన్ చేసి గ్లాసులో అతనికి సర్వ్ చేసి—ఐస్ క్యూబ్స్ వేసింది.

తను కూల్ డ్రింక్స్ తీసుకొని 'ఛీర్స్' చెప్పి—మందో పాసనకు అంకురార్పణ చేసింది.

"నీ పొందుకోసం నేను ఎంత ప్రయత్నించానో—ఆ భగవంతుడికే తెలియాలి. అందినట్లే అంది దూరమై పోయేదానివి. ఇన్నాళ్ళకు ఈ దేవత కరుణించింది. ఎన్ని జన్మల పుణ్యమో కదా!" విదేశీ మద్యం అతనిమీద పని చేయడం ప్రారంభించింది. ఒక సీసా మొత్తం ఖాళీ అయిపోయింది. ఆ టేబుల్ మీద ఇంకొక క్రొత్త సీసా వెలసింది.

దుర్గ గ్లాసు నింపి అందిస్తోంది.

సురేష్ పొట్ట నింపేస్తున్నాడు.

ఎడతెగకుండా—ఆ కార్యక్రమం అలా కొనసాగుతూనే ఉంది.

గోడగడియారం పదకొండు గంటలు కొట్టింది.

సీలింగ్ ఫ్యాన్ అతని కళ్ళలాగే గిరగిరా తిరుగుతోంది.

దుర్గ జడలోని మల్లెపూల గుబాళింపు అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

"దుర్గా! ఇకచాలు. బెడ్‌రూంలోకి వెళ్దాం!" మాట తడబడుతోంది.

"ఊఁ ఊఁ, ఈ ఒక్క సీసా కానివ్వండి—వెళ్దాం!" అంది.

దుర్గ మాటను త్రోసి పారవేసే శక్తి ప్రస్తుతానికి అతనికి లేదు. దుర్గ టేప్‌రికార్డర్ బటన్ నొక్కింది.

"అంకుల్! నీ గురించి నాకో చిన్న డౌటు చాలా కాలంగా ఉంది. అది తీర్చుకుందామని ఎప్పటినుంచో అనుకుంటున్నాను కానీ—యిన్నాళ్ళకు గానీ అవకాశం రాలేదు...."

"ఊఁ అడుగు చెప్తాను!" అన్నాడు.

"అయిదేళ్ళ క్రితం, నువ్వు చాలా పూర్ వి. ఒక్క మాటలో చెప్పాలంటే—తినడానికి రెండు పూటలా సరిగ్గా భోజనం కూడా లభించేదికాదు! అంత పావర్టీలో నుంచి—ఏదో అద్భుతం జరిగినట్టు, ఇంత పెద్ద ఫర్నిచర్ షాపు ఎలా పెట్టగలిగావ్! ఇంత బ్యాంకు బాలెన్స్.... ఎలా సాధ్యమైంది నీకూ!" ఆసక్తి గల విద్యార్థినిలా ప్రశ్నించింది.

'ఛన్' మంటూ శబ్దం—

చేయి తగిలి గాజుగ్లాసు క్రింద పడింది. దాంతోపాటు మద్యం కూడ ఒలికింది.

"ఐయామ్ సారీ....! చేయి తగిలింది."

"నెవర్ మైండ్!" అంటూ ఇంకో గ్లాసులో మళ్ళీ మద్యం నింపింది.

సురేష్ ఇంకొకసారి సిప్ చేశాడు.

దుర్గ విషయాన్ని మళ్ళీ గుర్తుచేసింది. "అదా!" అంటూ పెద్దగా నవ్వాడతను.

"ఏం లేదు. వెరీ సింపుల్! కర్ణపిశాచి ఉంది కదా!" అంటూ ఆగాడు.

కర్ణపిశాచి అంటే ఏమిటో దుర్గకు అర్థం కాలేదు. కానీ—"అదంటే ఏమిటి?" అని ప్రశ్నిస్తే—ఏదీ చెప్పకుండా దాటేస్తాడేమోనని భయంకొద్దీ—

"ఆఁ, ఉందీ!" అంది.

"నాకు వశమయ్యాక మొదటిరోజు పిలిస్తే అక్కడి విశేషాలు, ఇక్కడి విశేషాలు....ఆ రహస్యాలు, ఈ రహస్యాలు చెప్తాను, అంది. అవన్నీ ఏమీ వద్దూ, ఈ చుట్టుపట్ల ఏమైనా నిధీ నిక్షేపాలు ఉంటే చెప్పు" అని అడిగాను!

"ఓ!" అన్నది కర్ణపిశాచి.

"నేషనల్ హైవే, 9 లో, 65_వ మైలు రాయికి ఉత్తరదిక్కున సరిగ్గా రెండువందల మీటర్ల దూరంలో ఒక పాడుబడిన దిబ్బవుంది. ఆ దిబ్బను అయిదు మీటర్ల లోతు త్రవ్వించు. అక్కడ నీకు రెండు లంకెబిందెలు దొరుకుతాయి. ఆ రెండు బిందెల నిండా నైజాం కాలమునాటి బంగారు నాణాలు దొరుకుతాయి!" అని చెప్పింది.

"అంతే. ఓ ఆటో అద్దెకు తీసుకొని—ఇద్దరు కూలీ వాళ్ళను తీసుకెళ్ళి—అక్కడ త్రవ్వించాను—కర్ణపిశాచి చెప్పినట్లుగా రెండు లంకెబిందెలు, వాటి నిండా బంగారపు నాణాలు దొరికాయి—ఆ తర్వాత నేను లక్షాధికారి నవ్వడం, ఫర్నిచర్ షాపు పెట్టడం జరిగింది—!" అని చెప్పి మరో పెగ్గు పుచ్చుకున్నాడు.

"అబ్బ! భలే గమ్మత్తుగా ఉందే! మరి నువ్వు క్రోకడైల్ కొలనులో ఈదడం, నీకు తెలియని గేయాలు చదవడం ఇవన్నీ ఎలా సాధ్యం అయ్యాయి!"

"చెప్పానుగా! ఇవన్నీ క్షుద్రశక్తుల సహాయంతో చేసినవే! అంతా మా గురువుగారి దయ!"

"ఆయనెవరు?" ఆసక్తి కనిపించకుండా అడిగింది.

"ఆయన....ఆయన....సాయినాథ్...." అంటూ ఇంకా యేదో చెప్పబోయాడు.

అంతే! ఆ తర్వాత అతను మాట్లాడలేకపోయాడు. అతని నోరు పడిపోయింది. కుర్చీలోనుంచి దభీమని క్రింద పడిపోయాడు.

దుర్గ స్పృహలేకుండా పడివున్న సురేష్‌ను ఆటోవాడి

సహాయంతో లేపి—ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించింది.

16

స్పెషల్ వార్డ్!

డాక్టర్ గారు పరీక్షించి—షీట్ మీద ట్రీట్ మెంట్ రాసి వెళ్ళిపోయారు.

నర్స్ వచ్చి సెలైన్ ఎక్కించింది.

సెలైన్ నెమ్మదిగా అతని రక్తంలో కలిసి పోతోంది.

సురేష్ స్పృహ లేని స్థితిలో ఉన్నాడు.

నర్సు ఎక్కడికో వెళ్ళింది.

దుర్గ కూడా ప్రక్కనే ఉన్న బాత్ రూంలోకి వెళ్ళింది.

అయిదు నిమిషాలు గడిచాయి.

దుర్గ బాత్ రూంలో నుంచి—స్పెషల్ వార్డులోకి వచ్చింది.

అంతే!

అక్కడి దృశ్యాన్ని చూసి 'కెవ్వున' కేక వేసింది.

ఆ కేకతో దిక్కులు పిక్కటిల్లాయి.

డాక్టర్లు, నర్సులు, వార్డ్ బోయ్‌లు ఆ కేక విని గబ గబా అక్కడికి పరుగెత్తుకొచ్చారు.

అక్కడి దృశ్యాన్ని చూసి వారికి ఒళ్ళు గగుర్పొడిచింది. భయపడిపోయారు. వాళ్ళు ఎన్నో ఆటాప్సీలు చేశారు. ఎంతో భయంకరంగా యాక్సిడెంట్లు అయి వచ్చినవారికి ట్రీట్ మెంట్‌లు కూడా చేశారు. అయినా వాళ్ళు యెపుడు యింతగా భయాందోళనకు లోను కాలేదు.

ఆ గదిలో సురేష్ లేడు.

అతని శవముంది.

కటికవాడు జంతువును కోసి పేగులన్నీ బయట పార వేసి యే భాగానికా భాగం విడి విడిగా తీసి—ముక్కలు ముక్కలుగా నరికినట్లు—సురేష్ శవాన్ని — ఖండ ఖండాలుగా నరికి పేగులన్నీ సీలింగ్ ఫ్యాన్‌కు వ్రేలాడ దీశారు. సెలైన్ సీసా ఉన్నచోట అతని తల వ్రేలాడు తోంది. చేతులు ఒకచోట, కాళ్ళు ఒకచోట—డొక్క చించివేసిన దేహం ఒకచోట, కడు భయంకరంగా వ్రేలాడుతున్నాయి.

గది అంతా రక్తమయం.

ఒక డాక్టర్‌కు కర్తవ్యమేమిటో వెంటనే స్ఫురించి నట్లుంది.

ఫోన్ దగ్గరికి పరుగెత్తి—గబ గబా కంట్రోల్ రూంకు ఫోన్ చేశాడు.

పది నిమిషాల్లో హాస్పిటల్‌కు పోలీసులు వచ్చారు.

వాళ్ళు హాస్పిటల్లోని దృశ్యాన్ని చూసి—హడలి పోయారు.

ఫింగర్ ప్రింట్స్ బ్యూరోవాళ్ళు వేలిముద్రల కోసం గాలిస్తున్నారు.

పోలీసు ఫోటోగ్రాఫర్లు, ప్రెస్ ఫోటోగ్రాఫర్లు అక్కడి బీభత్స దృశ్యాన్ని కెమేరాలో బంధిస్తు న్నారు.

దాదాపు రెండు గంటల వృధాప్రయాస తర్వాత— ఎటువంటి ఆధారాలు దొరక్క—హంతకు లెవరో మహా తెలివి కలవారుగా నిర్ణయించేశారు పోలీసులు.

సబ్ ఇన్స్పెక్టర్ రాజు పంచనామాలో అక్కడి

ప్రతి దృశ్యాన్ని — కాగితంమీదకు ఎక్కిస్తున్నాడు.

ఇన్ స్పెక్టర్ రవి, దుర్గను ప్రశ్నిస్తున్నాడు.

"మీ .... పేరు?"

"దుర్గ!"

"వాసుడికి మీ రేమవుతారు?"

"మేన కోడలిని!"

"అతని వెంట యింకెవరయినా ఉన్నారా? మీ రేనా?"

"నే నొక్కదా న్నే!"

"అతని భార్య ..."

"విడాకుల కోసం, కోర్టులో కేసు అండర్ ట్రయిల్ వుంది....ఇందాక వాళ్ళింటికి ఫోన్ చేశాను. బహుశ మరో పావుగంటలో యిక్కడికి రావచ్చు!"

ఇన్స్పెక్టర్ రవి తల పంకించి—

"ఆవిడ పేరు...." నోట్ చేసుకోవడానికి సిద్ధమౌతూ అడిగాడు.

"లావణ్య!"

ఇన్ స్పెక్టర్ రవి ఆమె పేరు నోట్ చేసుకున్నాడు.

"పేషెంటు వెంట మీరే వున్నారు కదా! అతన్ని విడిచి మీ రెక్కడికి వెళ్ళారు?"

చెప్పింది....

"ఎంత సేపు వెళ్ళారు?"

"కొద్ది సేపే....బహుశా ఐదు నిమిషాలు?"

"అయిదు నిమిషాల్లో, ఈ ప్రేగులు తీయడం, తల నరకడం ఇవన్నీ యెలా సాధ్యమౌతాయి? యెంత ప్రవీణుడైనా కటికవాడైనా గంట తీసుకుంటాడు!"

"ప్రామిస్ అండీ! అయిదు నిమిషాల కంటే ఎక్కువ

నేపు నేను బయటికి వెళ్ళలేదు!" అన్నది అరచేయి తల మీద పెట్టుకుంటూ.

"మీ రెప్పుడైనా మాంసం కొట్టుకు వెళ్ళారా!"

"ఓ చాలాసార్లు వెళ్ళాను!"

"పావు కిలో మాంసమో, ఖైమో ఇవ్వమంటే వాడు యెంత టైము తీసుకుంటాడు. సరిగ్గా పావు గంట........ వాళ్ళెవరో గానీ - ఇతన్ని ఖైమా చేశారు కదా! అయిదు నిమిషాల్లో ఇదంతా ఎలా సాధ్యమౌతుంది....మీరు తప్ప కుండా పొరపడ్డారు!"

"లేదు ఇన్స్పెక్టర్! మీరు కనకాంబరం నర్సును కనుక్కోండి, నేను పొరపడ్డా—ఆవిడ పొరపడటానికి వీలు లేదు కదా!"

"ఆల్ రైట్, నేను ఆ విషయం ఆమెను ప్రశ్నిస్తాను! నిజం చెప్పండి, ఈ హత్యతో మీ కేమైనా సంబంధం వుందా?"

"నాకు ఎటువంటి సంబంధం లేదు, నేను అలాంటి కసాయిదానిలా కనిపిస్తున్నానా, ఇన్స్పెక్టర్?" దుర్గ కళ్ళలో నీరు వచ్చాయి.

"వారసుడు దొరికే వరకు మా కందరూ అనుమానితులే! ఇప్పుడు మీ అంకుల్ ఆస్తి ఎవరికి చెందుతుంది?"

"ఆయన వీలునామా యెవరికి రాసుకున్నారో.... నాకు తెలియదు. బహుశా, ఆయన భార్యకే చెంద వచ్చును. అతని ఆస్తికోరకు ఆశపడాల్సిన అవసరం నాకు లేదు. నేను ఇప్పటికే పాతిక లక్షల ఆస్తికి వారసురాలిని. అతని ఆస్తి యెవరికి దక్కుతుందో, యేమిటో ఆలోచించాల్సిన అవసరం నాకు లేదు?" అని ఫ్రాంక్ గా చెప్పింది.

సురేష్ హత్య వార్త తెలిసి — యాదగిరి లావణ్య హాస్పిటల్‌కు వచ్చారు.

ఆదే అదనుగా ఇన్‌స్పెక్టర్ లావణ్యను అక్కడే ప్రశ్నించాడు.

"మీ పేరు?"

"లావణ్య!"

"హతుడికి మీ రేమౌతారు!"

"భార్యను. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకొనే ప్రయత్నంలో వున్నాను!"

"కారణ మేమిటి?"

"అతను త్రాగుబోతు, తిరుగుబోతు, భార్యను కామాన్ని తీర్చే యంత్రంగా మాత్రమే చూడడం తెల్సినవాడు. కానీ.... కానీ అతను బ్రతికి ఉంటే— కాంప్రమైజ్ ఆయిపోదామనే అభిప్రాయానికి కొద్ది రోజుల క్రితమే వచ్చాను!"

"కారణం!" ఇన్‌స్పెక్టర్ ఆశ్చర్యంగా అడిగాడు.

"భర్త యెలాంటివాడైనా - అతను ఉంటేనే ఆడదానికి విలువ, లేకపోతే అందరూ వాడుకోవడానికి చూస్తారూ, పైగా విహ్యంగా మాట్లాడుకుంటారు. ఆ బ్రతుకు నరకం అని అనుభవంమీద తెలుసుకున్నాను!"

"ఆల్ రైట్, మీరు వెళ్ళవచ్చు" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

లావణ్య నమస్కారంచేసి అక్కడినుండి వెళ్ళిపోయింది.

తర్వాత ఇన్‌స్పెక్టర్ యాదగిరిని కూడ ప్రశ్నించి- అవసరమైన మేరకు సమాచారాన్ని సేకరించుకున్నాడు.

17

నాగార్జున కొండ.

మ్యూజియానికి ఒక మైలు దూరంలో యాదగిరి బీటు వేసి కూర్చున్నాడు.

సాయినాథ్ గుహ యెక్కడుందో - తెలుసుకొని, అతనికి శిష్యుడిగా చేరడం యాదగిరి లక్ష్యం.

భవతారిణి ఇచ్చిన రుద్రాక్షమాల తప్పించి అతనికి వేరే ధైర్యమేమీ లేదు. బ్యాగులో సాయినాథ్ బృందం మృత్యువు తప్ప!

ఆ దిక్కుగా మనుషు లెవరైనా వస్తారేమోనని కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని చూస్తున్నాడు. అటు వచ్చే వాళ్ళు తప్పకుండా - సాయినాథ్ శిష్యులేనని అతని నమ్మకం.

సూర్యాస్తమయమైంది.

అతనికి ఆ రాత్రి అక్కడే విశ్రమించక తప్పలేదు.

ఏ అవాంతరము లేకుండా - చంద్రకాంతిలో అక్కడున్న ఇసుక పర్రలమీద, ఆ రాత్రంతా పడుకున్నాడు.

భళ్ళున తెల్లవారింది.

యాదగిరి కళ్లు నలుపుకుంటూ లేచి చుట్టూ చూశాడు. అల్లంత దూరమునుండి ఒక వ్యక్తి, వేగంగా తనవైపే వస్తున్నాడు.

అతను దగ్గరికి వచ్చాడు.

యాదగిరి అలాగే నిశ్చింతగా కూర్చున్నాడు.

"ఎవరు మీరు?" హిందీలో ప్రశ్నించా డా వ్యక్తి.

"నా పేరు యాదవ్, సాయినాథ్ గుహవైపు వెళ్తూ ఇక్కడ కాసేపు కూర్చున్నాను, మీ రెవరూ?" యాదగిరి హిందీలోనే సమాధానమిచ్చాడు.

అతని కళ్ళు మెరిశాయి.

"అరె అలాగా! నేనూ ఆయన శిష్యుడ్నే. నా పేరు శేఖర్, అటే వస్తున్నాను, పదండీ వెళ్దాం!" అన్నాడు.

తన పాచిక పారినందుకు సంతోషించి యాదగిరి చటుక్కున లేచాడు.

వాళ్ళిద్దరూ నడక ప్రారంభించారు.

శేఖర్ కు ఆ దారి కొట్టిన పిండి. అతను గబగబా నడుస్తున్నాడు. గుహకు దారి తెలిసినందుకు యాదగిరి లోలోపల సంతోషిస్తున్నాడు. రుద్రాక్షమాలను ఒకసారి కళ్ళకు అద్దుకున్నాడు.

"మీ సాధన పూర్తి అయిందా?" శేఖర్ అడుగుతున్నాడు.

"ఇంకా ఎక్కడ. గురువుగారి గురించి, ఓ మిత్రుడు చెప్పాడు. ఆయన ఉపదేశం పొందుదామని, ఇలా బయలుదేరాను!" అన్నాడు యాదగిరి.

"ఎవరా మిత్రుడు" అడిగాడు అతను.

యాదగిరికి ఏం చెప్పాలో చప్పున బోధపడలేదు. అంతలోనే-అతనికి సురేష్ గుర్తువచ్చి - అతని పేరు చెప్పాడు.

"ఓహో, అతనా! చాలా ఇంటలిజెంట్! చాలా త్వరగా సాధన పూర్తిచేసుకొని—ఇంకా పెద్ద పెద్ద విద్యలు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు! గురువుగారికి సంస్కృతం తెలిసిన ఒక శిష్యుడు కావాలన్నాడు. మీకు వచ్చా?" అని అడిగాడు.

"వచ్చు" అన్నాడు ఏదో ఆలోచిస్తూ.

అలా మాట్లాడుకుంటూ ఓ పావుగంటలో వాళ్ళు గుహను చేరుకోగలిగారు,

తీరిగ్గా కూర్చున్న మాంత్రికుడు సాయినాథ్ దగ్గరికి వెళ్ళి సాష్టాంగ నమస్కారం చేశారు.

సాయినాథ్ యాదగిరిని కొత్తగా చూస్తూ—"శేఖర్! ఇతనెవరూ?" అని ప్రశ్నించాడు.

యాదగిరి మళ్ళీ చటుక్కున సాష్టాంగ నమస్కారం చేసి—"అయ్యా! నేనొక సంస్కృత పండితుణ్ని. సురేష్ నా మిత్రుడు. మీ శిష్య పరమాణువుల్లో నేనూ చేరడానికి సంకల్పించి ఇటు వచ్చాను!" అన్నాడు.

"మీరు సంస్కృత పండితులా?"

సాయినాథ్ ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

అతనికి సంస్కృత పండితుని అవసరం చాలా వుంది. సాయినాథ్ దగ్గర మంత్ర తంత్రాలకు సంబంధించిన బోలెడు సంస్కృత గ్రంథాలు ఉన్నాయి. వాటిని అధ్యయనం చేసి—క్రొత్త విద్యలు సాధన చేయాలని అతని ప్రగాఢమైన కోరిక.

వీటిని అధ్యయనం చేయడానికి అతనికి నమ్మకస్థులైన కొంతమంది సంస్కృత పండితులు కావాలి! అందుకే సాయినాథ్ అతన్ని ఆదరించాడు.

సాయినాథ్ అతన్ని గుహలోనే ఉన్న గ్రంథాలయం లోకి తీసికెళ్ళాడు. అందులో సుమారు రెండు మూడు వందల సంస్కృత తాళపత్ర గ్రంథాలున్నాయి.

"చూడండి యాదవ్ గారు! ఈ గ్రంథాలయంలోని యేదో ఒక గ్రంథంలో మృత్యువును జయించే తాంత్రిక విద్య ఉన్నదనే విషయాన్ని కర్ణపిశాచి చెప్పగలుగుతోంది. ఆ గ్రంథమేదో, యెక్కడుందో చెప్పలేక పోతుంది. మీరు వీటిని అక్కడక్కడ పరిశీలించి వీలైనంత త్వరగా ఆ గ్రంథమేదో పట్టుకోవాలి!" అని అత

నికి పని పురమాయించాడు.

యాదగిరి తలవూపి—పుస్తకాలు పరిశీలించడానికి ఉపక్రమించాడు.

మాంత్రికుడు సాయినాథ్ గుహలోనికి వెళ్ళిపోయాడు.

అతనికి ప్రాణభయం పట్టుకొంది.

సురేష్ చనిపోవడానికి ముందురోజు జరిగిన సంఘటన గుర్తొచ్చింది అతనికి.

ఆ రోజు—

సురేష్ త్రాగిన మైకంలో తన గురించి దుర్గకు చెపుతున్నాడు—

అదే సమయంలో—

తన గుహలో పిశాచాల ఆక్రందన, గుహ దద్దరిల్లేట్టు హాహాకారాలు చేస్తున్నాయి అవి.

గాఢనిద్రలో ఉన్న తనూ, గంగావతి యిద్దరూ లేచారు. "ఏమిటి? ఏం జరిగింది?" తను కంగారుగా అరిచాడు.

ప్రమాద సంకేతంగా పిశాచాలు అలా అరుస్తున్నాయి అని తనకు తెలుసు.

తన గురించి అన్ని వివరాలు సురేష్—దుర్గకు తెలియచేస్తున్నాడు అని పిశాచాలు చెప్పాయి.

తన గురించి వివరాలు దుర్గకు తెలిసిన వారం రోజుల్లో తనకు మృత్యువు తప్పదని కర్ణపిశాచి చెప్పింది.

"మీరేం చేస్తున్నారు!" తను కోపంగా గర్జించాడు.

"అతని నోరు పడిపోయేటట్లు చేశాం!" అని సమాధానమిచ్చాయి.

"వాడి నోరు కాదు, వాడి ప్రాణాలు పీక్కుతినండి, వెళ్ళండి!" తను ఆదేశించాడు.

మరుక్షణమే సురేష్ ప్రాణాలు అనంత ఆకాశంలో కలిసిపోయాయి.

సురేష్‌ను లోక భీకరంగా వధించాయి.

ఆరురోజులు గడిచిపోయాయి.

యాదగిరి ఉరఫ్ సంస్కృత పండితుడు యాదవ్ మృత్యువును జయించే తాంత్రిక విద్య ఉన్న గ్రంథాన్ని కనుక్కోలేకపోయాడు.

సాయినాథ్ ప్రాణభయంతో వణికిపోతున్నాడు. తనను మృత్యువు ఏ రూపంలో కబళించబోతుందో అతను వూహించలేకపోయాడు.

ఏడవరోజు—

ఈ రోజు దాటిపోతే—కర్ణపిశాచి చెప్పింది అబద్ధమౌతుంది. తన ప్రాణానికి ఎటువంటి ఢోకా ఉండదు.

మృత్యుభయంతో—ఆ రోజంతా అతను దేవీపూజలో నిమగ్నమయ్యాడు.

సాయంత్రం ఆరుగంటలు.

సూర్యాస్తమయం అయింది.

యాదగిరి తాంత్రిక గుహాలకు రెండుమైళ్ళ దూరంలో ఓ పెద్ద మర్రిచెట్టు ఎక్కి—గుహాలవైపు గడియారంవైపు చూస్తూ కూర్చున్నాడు.

మరొక అయిదు నిముషాలలో ఆ గుహ నేలమట్టం కాబోతోంది.

నిముషాలు గడుస్తున్నాయి.

యాదగిరిలో ఉద్వేగం పెరుగుతోంది.

ఆరుగంటల అయిదు నిముషాలు.

రెండు మైళ్ళ దూరంలో ఉన్న యాదగిరికి ఢాన ఢాంత రాళ్ళాలు దద్దరిల్లేట్లు భయంకరమైన శబ్దం వినవచ్చి—గుహ శిథిలాలు చెల్లా చెదురుగా పడిపోతున్న దృశ్యంకనిపిస్తోంది.

తాను పెట్టిన ఎక్స్ప్లోజివ్స్ చక్కగా పనిచేశాయి అనుకున్నాడు.

గుహా నేలమట్టమయింది.

గుహాతోపాటు సాయినాథ్, గంగావతి అతని శిష్యులూ నేలమట్టమయ్యారు.

యాదగిరి సంతృప్తిగా చెట్టు దిగి—గృహోన్ముఖుడయ్యాడు.

—: అయిపోయింది :—